


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

సంపుటి 11 | సంచిక 38 | కర్నూలు | ఆదివారం మార్చి 15 2026

SREECHAKRA TELUGU DAILY

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




## దేశంపై యుద్ధప్రభావం పడకుండా చర్యలు

**గందరగోళ పరిస్థితులు సృష్టిస్తున్న కాంగ్రెస్**
**దేశ ప్రయోజనాలకు భిన్నంగా కాంగ్రెస్ వైఖరి**
**అసోం ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ విమర్శలు**



గౌహతి,మార్చి14(శ్రీచక్ర) :మధ్యప్రాచ్యంలో యుద్ధం ప్రభావం దేశంపై సాధ్యమైనంత తక్కువగా ఉండేలా కేంద్రం ప్రయత్నాలు చేస్తోందని ప్రధాని మోడీ చెప్పారు. అయితే ఇందుకు భిన్నంగా ఏమాత్రం బాధ్యతలేని విపక్షంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తోందని ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అస్సాంలోని సిల్చార్‌లో శనివారంనాడు పర్యటించారు. రూ.2 3,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. రూ.22 ,864 కోట్లతో సిల్చార్-మేఘాల యలోని షిల్లాంగ్ మధ్య నిర్మించ నున్న యాక్సెస్ కంట్రోల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, అస్సాం ప్రజలను హింస, ఉగ్రవాదం వైపు కాంగ్రెస్ తప్పుదారి పట్టించిందని, అయితే ఇవాళ రాష్ట్రంలో సమృద్ధిగా అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఇవాళ ప్రప ంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయి. దేశ ప్రజలపై ఆ ప్రభావం తగ్గించడానికి ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోంది. వారి రక్షణ, శ్రేయస్సుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతిపక్షంగా కాంగ్రెస్ వ్యవహరిస్తుందని ఆశిస్తాం. అయితే దేశ ప్రయోజనాల పరిరక్షణలో కాంగ్రెస్ మరోసారి విఫలమైందని విమర్శిం చారు. దేశంలో భయాందోళనలు సృష్టించేందుకు ప్రయత్నిస్తోంది. మోదీని దూషించడమే పనిగా పెట్టుకుంది. అంతర్జాతీయంగా భారత్ శీఘ్ర అభివృద్ధిని సాధించడం కొన్ని శక్తులకు ఇష్టంలేదు. అలాంటి శక్తుల చేతిలో కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిందని మోదీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పి ంచారు. కాంగ్రెస్ పార్టీకి అస్సాం గురించి కానీ, దేశం గురించి కానీ ఎలాంటి విజన్ లేదని మోదీ తప్పుపట్టారు. మోదీని దూషిం చడం, అబద్ధాలు, వదంతుల ప్రచారంతో ప్రజలను తప్పుదారి పట్టించడమే ఆ పార్టీకి తెలుసునని అన్నారు. బీజేపీ ప్రభుత్వం యువతకు అనేక అవకాశాలు కల్పించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఆలోచనలు ఎక్కడ ఆగిపోతాయో, అక్కడి నుంచే తమ పని ప్రారంభ మవుతుందని, అభివృద్ధిలో వెనుకబడిన వారికి ప్రాధాన్యత ఇవ్వడమే బీజేపీ ప్రధాన మంత్రమని చెప్పారు. మీరు కాంగ్రెస్‌ను ఇక్కడి నుంచి ఎప్పుడో తరిమికొట్టారని వ్యాఖ్యానించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో యూత్ కాంగ్రెస్ నేతలు చొక్కాలు విప్పి నిరసనలు తెలపడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని ప్రస్తా విస్తూ.. మొత్తం దేశం ఈ చర్యను ఖండించిందన్నారు. ఓటమితో నిరాశ చెందిన కాంగ్రెస్ దేశం పైనే దాడికి దిగిందన్నారు.

## గ్యాస్ గందరగోళం లేకుండా చూడండి

**మంత్రులకు సీఎం చంద్రబాబు ఆదేశం**



అమరావతి,మార్చి14 (శ్రీచక్ర) : గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఆందోళన చెందకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు మంత్రులకు దిశానిర్దేశంచేశారు. పలువురు మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్యాస్ సరఫరా అంశంపై మంత్రులతో మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితిని మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. గ్యాస్ సరఫరా అంశంపై ఏర్పాటైన మంత్రుల సబ్ కమిటీ భేటీ అవుతున్నట్లు సీఎంకు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వపరంగా ఏం చేయాలో, ఎంత చేయాలో అంతా చేయాలని సీఎం సూచించారు. కేంద్రంతో సమన్వయం చేసు కుని సమస్య లేకుండా ప్రయత్నం చేయాలని ఆదేశించారు. హోటళ్లు సహా భాగస్వామ్య పక్షాలతో మాట్లాడి.. వాస్తవ పరిస్థితికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించాలని మంత్రులకు ముఖ్యమంత్రి చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందకుండా చూడాలని మంత్రులకు సీఎం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ క్యాబినెట్ సబ్ కమిటీలో మంత్రులు నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు ఉన్నారు.

## గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం చర్యలు

**అప్పన్నను దర్శించుకున్న హోంమంత్రి అనిత**

విశాఖపట్నం,మార్చి14(శ్రీచక్ర) ఏపీలో గ్యాస్ సంక్షోభం లేకుండా ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా గ్యాస్ కొరత గురించి ఆందోళనలు తలెత్తుతుం డటంతో రాష్ట్రంలో ఏవిధమైన సంక్షో భం రాకుండా చర్యలు చేపట్టామని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్టీజీఎస్ ద్వారా ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారని వెల్లడించారు. ఆర్టీజీఎస్ రాష్ట్రానికి గుండెలాంటిదిగా హోంమం త్రి పేర్కొన్నారు. అధికారులకు సీఎం చంద్రబాబు తగిన ఆదేశాలు జారీ చేశారన్నారు. గ్యాస్ సరఫరా సాఫీగా సాగేలా చూస్తున్నట్లు హోంమంత్రి వివరించారు. దయచేసి వదంతులను నమ్మొద్దని ప్రజలను కోరారు. గ్యాస్ సరఫరాపై సామాజిక మాధ్యమాల్లో కొంతమంది తప్పుడు ప్రచారం చేస్తున్నారని హోంమంత్రి అనిత తెలిపారు. ఇదిలావుంటే శనివారం ఉదయం సింహాచలం అప్పన్న స్వామిని హోం మంత్రి అనిత దర్శించుకున్నారు. చందనోత్సవం, స్వామివారి కళ్యాణోత్సవం నే లో అధికారులు, అర్చకులతో ఏర్పాట్లపై చర్చించారు. గత సంవత్సరం చందనోత్సవానికి 1,20,000 మంది భక్తులు స్వామివారి దర్శనానికి రావడం జరిగిందని హోంమంత్రి తెలిపారు. ఈ సంవత్సరం భక్తుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. ఈనెలాఖ రిలో మంత్రుల బృందం చంద నోత్సవం ఏర్పాట్లపై సమీక్షి ంచనున్నట్లు తెలిపారు. సామాన్య భక్తుల దర్శనానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు.

## పాడేరులో జనసేన ఆవిర్భావ వేడుకలు

**ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించిన పవన్**
**థింసా నృత్యంతో స్వాగతం పలికిన గిరజన మహిళలు**
**పార్టీ ఆవిర్భావం సందర్భంగా చంద్రబాబు, లోకేశ్ అభినందనలు**



పాడేరు,మార్చి14(శ్రీచక్ర) : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో పర్యటిస్తున్నారు. ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన వెళ్లారు. అనంతరం రోడ్డు పనులు పరిశీలించారు. జనసేన ఆవిర్భావ దినోత్సవం కావడంతో ఓనూరులో పార్టీ జెండాను ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా పవన్‌కు స్థానిక మహిళలు థింసా నృత్యంతో స్వాగతం పలికారు. పవన్ సమక్షంలో పలువురు జనసేనలో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓనూరులో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం పవన్‌కు సీఎం చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలు గు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయమన్నారు. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు సీఎం శుభాభినందనలు తెలిపారు. పవన్‌కు మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఏడు సిద్ధాం తాలతో ప్రజాజీవితాల్లో భాగం కావడం సంతోషమన్నారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధి నేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ పట్నం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్టులో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంచకర్ల రమేశ్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయ్ కుమార్, ప్రిన్సిపల్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్ తదితరులు పవన్‌ను కలిసి స్వాగతం పలికారు. తరవాత హెలికాప్టర్‌లో అల్లూరి సీతారామం రాజు జిల్లాలోని పాడేరుకు బయలు దేరారు పవన్. జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ పర్యటన జరగనుంది. పాడేరు నియోజకవర్గం నందిగరువు గ్రామంలో గిరిజనుల మధ్య ఈ వేడుకలు నిర్వహించనున్నారు. పాడేరులో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి, ప్రధానమంత్రి జన్ మన్ పథకం కింద 'అడవితల్లి బాట' పేరిట నిర్మించిన రహదా రులను డిప్యూటీ సీఎం పరిశీలించనున్నారు. ఆపై నిర్మాణం పూర్తయిన రహదారులను పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. అనంతరం గిరిజనులతో 'మాటా-మంతి' కార్యక్రమ ంలో పాల్గొని వారి సమస్యలను తెలుసుకుని చర్చించనున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

## రాజధానిలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలు

**అమరావతి గ్రామాల్లో పర్యటించిన మంత్రి నారాయణ**



అమరావతి,మార్చి14 (శ్రీచక్ర) :అమరావతిలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఏపీ మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. ఈ పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో అండర్ గ్రౌండ్ వాటర్, స్టామ్ వాటర్, వీధి దీపాలు, సిమెంట్ రోడ్లు వేస్తామని తెలిపారు. శనివారం అమరావతిలోని అనంతవరం, నెక్కలు గ్రామసభల్లో మంత్రి నారాయణ, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు. గ్రామాల్లో కల్పిస్తున్న మౌలిక సదుపాయాల గురించి గ్రామ ప్రజలకు వివరించారు. గ్రామస్తుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ ప్రసంగించారు. మౌలిక సదుపాయాల కల్పనపై, గ్రామసభల నిర్వహణపై దృష్టిపెట్టామని చెప్పుకొచ్చారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలోని పనుల్లో ప్రస్తుతం 30 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది జూన్ నాటికి అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నివాసాలు పూర్తి అవుతాయని స్పష్టం చేశారు. 2027 జూన్ నాటికి రాజధానిలో 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్డు,1500 కిలోమీటర్ల లేట్ అవుట్ రోడ్లు పూర్తి అవుతాయని వెల్లడించారు. అమరావతిలో శరవేగంగా ఐకానిక్ భవనాల పనులు జరుగుతున్నాయని తెలిపారు. 2028 డిసెంబర్ నాటికి ఐకానిక్ భవనాలు పూర్తి అవుతాయని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## గ్యాస్‌పై ప్రజలు ఆందోళన చెందొద్దు

**కొరత సమస్య లేకుండా ప్రభుత్వం పటిష్ట చర్యలు**
**మంత్రుల బృందం, ప్రత్యేక అధికారుల బృందాలు నిరంతర పర్యవేక్షణ**
**కష్టం, నష్టాన్ని తగ్గించేందుకు ముమ్మర ప్రయత్నాలు**
**సరఫరా వ్యవస్థల పునరుద్ధరణ, బలోపేతానికి కృషి**
**వంట గ్యాస్‌కు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు**
**ఆసుపత్రులు, హాస్టళ్ల కార్యకలాపాలకూ ప్రాధాన్యం**
**రియల్ టైమ్ డేటా విశ్లేషణతో ప్రణాళికాయుత చర్యలు**
**బ్లాక్ మార్కెటింగ్ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు**
**వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి**
**రాష్ట్ర మంత్రులు కేశవ్, అచ్చెన్నాయుడు, మనోహర్**




విజయవాడ,మార్చి14 (శ్రీచక్ర) రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరా విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందా ల్సిన అవసరం లేదని, ప్రజలకు ఇబ్బంది లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటు న్నాయని, మంత్రుల బృందం నిరం తరం పరిస్థితిని సమీక్షిస్తోందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యా వుల కేశవ్ అన్నారు. శనివారం కానూరులోని పౌర సరఫరాల రాష్ట్ర కార్యాలయంలో మంత్రులు పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, వర్చువల్‌గా నాదెండ్ల మనోహర్.. పౌర సరఫరాలు, సమాచార, పౌర సంబంధాలు, పోలీస్, విజిలెన్స్ తదితర సమన్వ య శాఖల అధికారులతో పాటు ఐవోసీఎల్, బీపీసీఎల్, హెచ్‌పీసీఎ ల్ తదితర ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎల్‌పీజీ రోజువారీ అవసరాలు, సరఫరా స్థితిగతులతో పాటు భవిష్యత్తు కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై చర్చించారు. రియల్ టైమ్ డేటా విశ్లేషణ ఆధారంగా పటిష్ట కార్యాచరణతో ముందుకు వెళ్లాలని నిర్ణయించారు. అనంతరం మంత్రి పయ్యావుల కేశవ్.. ఉన్నతాధికారులతో కలిసి మీడియాతో మాట్లాడారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని గౌరవ ప్రధాని నేతృత్వంలో కేంద్రం, గౌరవ సీఎం నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని బృం దంతో పాటు అధికారుల బృందాలు నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ పటిష్ట కార్యాచరణతో ముందుకెళ్తూ భరోసా కల్పిస్తున్నట్లు తెలిపారు.

# సంపాదకీయం

## ఢిల్లీలో దోస్తీ... గల్లీలో కుస్తీ

ప్రస్తుతం భారత రాజకీయాల్లో 'శత్రువుకు శత్రువు మిత్రుడు' అనే సూత్రం విపక్షాల ఐక్యతకు దిక్సూచిగా మారింది. ఇండీ కూటమిలో అంతర్గత విభేదాలు ఉన్నప్పటికీ, లోక్‌సభ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మానం మరియు సీఈసీపై అభిశంసన తీర్మానం వంటి అంశాలు విపక్షాలను ఏకం చేయడానికి రాజకీయ అస్త్రాలుగా దొరికాయి. ఇవి కేవలం తీర్మానాలు మాత్రమే కావు, విపక్షాల ఐక్యతకు ఒక 'లిట్మస్ టెస్ట్' వంటివి. సంఖ్యాబలం లేకపోయినా ప్రభుత్వాన్ని డిఫెన్స్‌లో నెట్టగలమనే ఆత్మవిశ్వాసాన్ని ఇవి విపక్షాల్లో నింపాయి. అయితే, ఢిల్లీ స్థాయిలో కనిపిస్తున్న ఈ ఐక్యత రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల దగ్గరకు వచ్చేసరికి మాయమవుతోంది. బెంగాల్‌లో మమత వర్సెస్ కాంగ్రెస్–లెఫ్ట్, కేరళలో ఎల్డీఎఫ్ వర్సెస్ యూడీఎఫ్ పోరు విపక్షాల ద్వంద్వ వైఖరిని స్పష్టం చేస్తోంది. సీట్ల సర్దుబాటు, ప్రాంతీయ అస్తిత్వ పోరాటాలు ఈ కూటమికి పెను సవాలుగా మారాయి. తమిళనాడు, మహారాష్ట్రలో పొత్తులు బలంగా ఉన్నప్పటికీ, పంజాబ్, కేరళ, బెంగాల్ వంటి రాష్ట్రాల్లో విపక్షాల మధ్య 'పగటి పూట స్నేహం – రాత్రి పూట యుద్ధం' అనే చందంగా రాజకీయాలు సాగుతున్నాయి. శత్రువుకు శత్రువు మిత్రుడు అవుతారంటారు. ప్రస్తుతం దేశ రాజకీయాలు ఈ సమీకరణంతోనే నడుస్తున్నాయి. ముఖ్యంగా విపక్ష కూటమి. పైకి చూస్తే ఎవరికి వారే అన్నట్టుగా కనిపిస్తున్నా.. రాజకీయ శత్రువు కళ్ల ముందు కనిపించే సరికి.. ఏకం అవ్వాలనే కసి పెరుగుతోంది. నిజానికి, విపక్షాలకీ కలవాలనుంది. కలవడానికి బలమైన కారణాలూ ఉన్నాయ్. ఇండీ కూటమి విచ్ఛిన్నమైనా విపక్షాల్ని ఏకం చేయడానికి అస్త్రాలు వరుసగా దొరుకుతున్నాయ్. అందులో మొదటిది లోక్‌సభ స్పీకర్‌పై పెట్టిన అవిశ్వాస తీర్మానం. అఫ్‌కోర్స్ ఆ తీర్మానం వీగిపోయింది. రెండ్రోజుల చర్చ తరువాత.. బుధవారం సాయంత్రం నాటి ఓటింగ్‌లో మూజువాణి ఓటుతో ఆ తీర్మానాన్ని తిరస్కరించింది లోక్‌సభ. నిజానికీ ఈ తీర్మానం వీగిపోతుందని విపక్షానికి కూడా తెలుసు. కాకపోతే.. అందులో ఓ రాజకీయ వ్యూహం ఉంది. ఇండీ కూటమి ఐక్యతకు అదో లిట్మస్ టెస్ట్ లాంటింది. ఈ తీర్మానం విపక్షాల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను పక్కన పెట్టి, వారిని ఒకే తాటిపైకి తెచ్చింది. ఎలా చెప్పగలరు అలా అంటే.. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ పార్టీలు కలిసి ఉమ్మడిగా నోటీసు ఇచ్చాయి. తీర్మానంపై చర్చ జరిగినప్పుడు కూడా ఒక్కటిగానే నిలబడ్డాయి. ఓటింగ్ సమయంలో కలిసే ఉండాలని మాట్లాడుకున్నాయి. ఓవరాల్‌గా.. సీట్ల సర్దుబాటులో సమస్యలు ఉన్నప్పటికీ.. బీజేపీ వ్యతిరేక పోరాటంలో తామంతా ఒక్కటేననే సంకేతాన్ని ప్రజల్లోకి పంపాయి విపక్షాలు. అటు బెంగాల్ లో మాత్రం పశ్చిమ బెంగాల్‌లో ఒకప్పుడు తిరుగులేని శక్తిగా వెలిగిన వామపక్షాలు, కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తమ ఉనికిని చాటుకోవడంతో పాటు మమతా బెనర్జీని గద్దె దించడమే పరమావధిగా ముందుకు సాగుతున్నాయి. గత ఎన్నికల్లో సున్నా స్థానాలకే పరిమితమైన ఈ కూటమి, ఈసారి క్షేత్రస్థాయిలో టీఎంసీ వ్యతిరేక ఓటును బీజేపీ వైపు మళ్లకుండా తమ వైపు తిప్పుకోవాలని చూస్తోంది. ముఖ్యంగా తృణమూల్ ప్రభుత్వంపై ఉన్న అవినీతి ఆరోపణలు, నిరుద్యోగ సమస్యలను అస్త్రాలుగా చేసుకుని మమతా కంచుకోటలను బద్దలు కొట్టేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. మమతా బెనర్జీకి అండగా నిలిచే మైనారిటీ , గ్రామీణ ఓటు బ్యాంకును దెబ్బతీయడం ఈ కూటమి ప్రధాన ఉద్దేశం. గతంలో కాంగ్రెస్‌కు పట్టున్న మాల్డా, ముర్షిదాబాద్ వంటి జిల్లాల్లో టీఎంసీని అడ్డుకుంటే, రాష్ట్రస్థాయిలో మమతా ప్రాభవం తగ్గుతుందని వీరి అంచనా. మమతా బెనర్జీకి వ్యతిరేకంగా మాట్లాడే ప్రతి ఓటు తమకే పడాలని, తద్వారా టీఎంసీని బలహీనపరిచి మళ్లీ రాష్ట్రంలో తాము ఒక నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని లెఫ్ట్–కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ టాస్క్ లో భాగంగానే వీరు సంయుక్తంగా భారీ ర్యాలీలు నిర్వహిస్తూ క్యాడర్‌లో నూతనోత్సాహాన్ని నింపుతున్నారు. టీఎంసీకి వ్యతిరేకంగా నిరంతరం వీధుల్లో పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ , డీవైఎఫ్ఐ వంటి యువజన సంఘాలను లెఫ్ట్ కూటమి ముందు వరుసలో నిలుపుతోంది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో జరిగిన కుంభకోణాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా మమతా బెనర్జీ క్లీన్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్నారు. మమతా బెనర్జీని పూర్తిగా ఓడించలేకపోయినా, ఆమెకు మ్యాజిక్ ఫిగర్ అందకుండా చేయడమే ఈ కూటమి అసలు టాస్క్. తద్వారా రాష్ట్రంలో టీఎంసీ ఏకపక్ష నిర్ణయాలకు అడ్డుకట్ట వేయవచ్చని వీరు భావిస్తున్నారు. మమతా వ్యతిరేక ఓట్లు కేవలం బీజేపీకే పడతాయనే భ్రమను తొలగించి, తటస్థ ఓటర్లను తమ వైపు తిప్పుకోవడంలో ఈ కూటమి ఎంతవరకు సఫలమవుతుందనేది బెంగాల్ భవిష్యతును నిర్ణయించనుంది. ఒకవేళ వీరు గణనీయమైన స్థానాలు సాధిస్తే, అది బెంగాల్ రాజకీయాల్లో మమతా శకానికి ముగింపు పలికే తొలి అడుగు అవుతుందని అనుకోవచ్చు. మరో వైపు ఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై ప్రవేశపెట్టిన తీర్మానం నోటీసులో విపక్షాలు ఏడు ప్రధాన ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి పక్షపాత నిర్ణయాలు తీసుకుంటున్నారని, అనుచిత ప్రవర్తన రుజువైందని, ఎన్నికల అవకతవకలపై విచారణను ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటు న్నారని, ఓటుహక్కును రద్దుచేశారని విపక్షాలు ఆరోపించాయి.

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశాం:జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



కర్నూలు, మార్చి 14 (శ్రీచక్ర): పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అన్ని ఏర్పాట్లు చేశాం అని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో 10వ తరగతి పబ్లిక్ పరీక్షల అంశం పై కలెక్టర్ ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ నుండి రాష్ట్రమంతటా పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం అవుతాయన్నారు. అందులో భాగంగా కర్నూలు జిల్లాలో 37 వేల 331 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు.. 160 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించడం జరుగుతోందని తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామన్నారు. పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లకు సంబంధించి డిపార్ట్‌మెంటల్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించి వారికి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎస్కార్ట్ సౌకర్యం, వాహనాలను ఏర్పాటు చేశామని, సమస్యాత్మక కేంద్రాల్లో సిసిటివి కెమెరాల నిఘా ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. సమీపంలోని జిరాక్స్ షాపులు మరియు ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయబడతాయన్నారు. పరీక్షల సమయంలో అంతరాయం లేని విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకున్నాం అన్నారు. వేసవి కాలం దృష్ట్యా అన్ని కేంద్రాల్లో ఓఆర్ఎస్ (ఓర్స్) ప్యాకెట్లు, త్రాగునీటి సౌకర్యం, ముఖ్యమైన మందులు మరియు మెడికల్ స్టాఫ్ పరీక్ష కేంద్రాల్లో అందుబాటులో ఉంటారన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం అన్ని 160 కేంద్రాలలో తగినంత ఫర్నిచర్ మరియు తాగునీటి సదుపాయం కల్పించారన్నారు. విద్యార్థులు మరియు సిబ్బంది కోసం ఏపీఎస్ఆర్‌టిసి ద్వారా ప్రత్యేక బస్సులు మరియు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ప్రశ్న పత్రాలను 34 పోలీస్ స్టేషన్లలో భద్రపరిచామన్నారు. వీటిని పరీక్ష రోజు ఉదయం 8:00 గంటలకు తెరిచి, 8:30 కి కేంద్రాలకు చేరుస్తారన్నారు. పరీక్ష కేంద్రాల్లో తగినంత గాలి మరియు వెలుతురు ఉండేలా చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వివరించారు. విద్యార్థులు మొబైల్ ఫోన్స్ తీసుకురాకూడదన్నారు. ఎలెక్ట్రానిక్ పరికరాలు ఏవీ అనుమతించబడవన్నారు. ఇన్విజిలేటర్లకు కూడా పరీక్ష కేంద్రాల లోపలికి మొబైల్ ఫోన్లు అనుమతించడం లేదన్నారు. విద్యార్థులకు పరీక్షా కేంద్రాలు చేరుకునేందుకు ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ వివరించారు. పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు కలెక్టర్ ఆల్ ద బెస్ట్ చెప్పారు. విద్యార్థులు ఒత్తిడికి లోనవ్వకుండా, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని కలెక్టర్ కోరారు. ఉదయం 9 గంటలకే పరీక్షా కేంద్రం చేరుకోవాలని సూచించారు. అందువల్ల ఒత్తిడి ఉండదని సూచించారు. ప్రెస్ కాన్ఫరెన్స్ లో డి ఈ ఓ సుధాకర్ పాల్గొన్నారు.

## త్యవేడు ఆసుపత్రి దుస్థితిపై వైద్యమంత్రి దృష్టి పెట్టాలి.మంత్రి కి ఈ మెయిల్ ద్వారా తెలిపిన డీవీఎంసీ సభ్యుడు గుత్తి త్యాగరాజు




సత్యవేడు,మార్చి14(శ్రీచక్ర):సత్యవేడు ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై డీవీఎంసీ సభ్యుడు,దేవాంగ అభ్యుదయ సేవా సంఘం అధ్యక్షుడు గుత్తి త్యాగరాజు, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి వై.సత్య కుమార్ యాదవ్ కు ఈ–మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు సత్యవేడుకు చెందిన హేమంత్ సోషల్ మీడియాలో చేసిన పోస్టును పరిగణలోకి తీసుకుని ఆసుపత్రిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన కోరారు. ఇదే అంశాన్ని స్థానిక ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం కూడా అసెంబ్లీలో ప్రస్తావించారని గుర్తుకు తెచ్చారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గుత్తి త్యాగరాజు కోరారు.

## పనితీరు మెరుగుపరుచుకుని జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలి

**ప్రతి శాఖ సమన్వయంతో లక్ష్యాల సాధనకు కృషి చేయాలి**

**ప్రజల సంతృప్తి శాతాన్ని మెరుగుపరచండి:జిల్లా కలెక్టర్ శ్రాజకుమారి గణియా**







నంద్యాల, మార్చి 14 (శ్రీచక్ర): జిల్లా సమగ్ర అభివృద్ధి సాధనకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పనితీరును మరింత మెరుగుపరచుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సానుకూలత, ముఖ్య అభివృద్ధి సూచికలు, నియోజకవర్గాల ప్రత్యేక సమస్యలపై జిల్లాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేశారు. జిల్లా ర్యాంకింగ్‌లో ముందంజ రాష్ట్రంలోని 28 జిల్లాలను పనితీరు ఆధారంగా నాలుగు వర్గాలుగా విభజించగా, నంద్యాల జిల్లా కాంపోజిట్ ర్యాంకింగ్‌లో 6వ స్థానంలో నిలిచి "లీడర్స్" కేటగిరీలో స్థానం సంపాదించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా పురోగతిని మరింత వేగవంతం చేసి రాబోయే సమీక్షలలో ఇంకా మెరుగైన స్థానాన్ని సాధించేలా అన్ని శాఖలు కృషి చేయాలని సూచించారు. రాష్ట్ర స్థాయి ఆర్థిక వృద్ధిలో నంద్యాల జిల్లా వాటాను పెంచేందుకు వివిధ రంగాల్లో సమగ్ర ప్రణాళికలు అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. గతంలో జిడిపి సహకారంలో 22వ స్థానంలో ఉన్న జిల్లా ప్రస్తుతం 18వ స్థానానికి చేరుకోవడం ప్రగతిని సూచిస్తుందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో జిల్లా ఆర్థిక వృద్ధిని మరింత పెంచే లక్ష్యంతో కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో వ్యవసాయ రంగంలో సానుకూల పురోగతి నమోదైందని కలెక్టర్ వివరించారు. వ్యవసాయం ద్వారా వచ్చే ఆదాయం గత ఏడాది రూ.4,400 కోట్ల నుండి ఈ ఏడాది సుమారు రూ.7,500 కోట్లకు పెరిగినట్లు తెలిపారు. సాగు విస్తీర్ణం కూడా గణనీయంగా పెరగడంతో పాటు బీడు భూములను సాగులోకి తీసుకురావడం మరియు ద్విపంట సాగు ప్రోత్సాహం వంటి చర్యలు ఈ వృద్ధికి దోహదపడ్డాయని చెప్పారు. ఉద్యానవన (హార్టికల్చర్) రంగం జిల్లాకు ముఖ్య ఆదాయ వనరుగా మారిందని, ప్రస్తుతం ఈ రంగం ద్వారా సుమారు రూ.7,000 కోట్ల ఆదాయం లభిస్తున్నట్లు తెలిపారు. రైతులకు అధిక లాభదాయక పంటలు, ఆధునిక సాగు విధానాలు మరియు విలువ ఆధారిత ఉత్పత్తులపై దృష్టి సారించి ఈ రంగాన్ని మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు ప్రజలకు సులభంగా చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పెన్షన్లు, రేషన్ పంపిణీ, సంక్షేమ సేవలు మరియు ప్రజా సేవల అమలులో పారదర్శకత, సమయపాలన, మర్యాదపూర్వక సేవలు అందించడంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. రవాణా, రోడ్లు, ప్రజా రవాణా సదుపాయాలు, పౌరసరఫరాలు, అన్న క్యాంటీన్లు వంటి సేవల్లో సమయపాలన, పరిశుభ్రత మరియు సేవా నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు అందించే సేవలు సమర్థవంతంగా ఉండేలా శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వంలోని 33 శాఖల పనితీరుపై ప్రజల అభిప్రాయాలను సేకరించినప్పుడు కొన్ని శాఖల్లో ప్రజల సంతృప్తి కేవలం 35 శాతం మాత్రమే వుందన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అందిన గూగుల్ షీట్‌లో టాప్ 10 ఉత్తమ మరియు అత్యల్ప పనితీరు కనబరుస్తున్న శాఖల వివరాలు నమోదు చేయాలని సూచించారు. అలాగే ఎన్టీఆర్ భరోసా కింద జిల్లాలో సుమారు 2,16,000 మంది లబ్ధిదారులకు ప్రతి నెల దాదాపు రూ.100 కోట్ల మేర పెన్షన్లు పంపిణీ చేస్తున్నప్పటికీ, ప్రజల నుంచి 91 శాతం మాత్రమే సానుకూల స్పందన వస్తోందన్నారు. లోపాలను సరిదిద్ది ప్రజల సంతృప్తిని 98 శాతం పైగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో సుమారు 90 శాతం మంది మాత్రమే రేషన్ తీసుకుంటున్నారని, మిగిలిన 10 శాతం మంది ఎందుకు రేషన్ పొందడం లేదో క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వలస వెళ్లిన వారు గుంటూరు వంటి ఇతర ప్రాంతాల్లో రేషన్ పొందే సౌకర్యం ఉన్నప్పటికీ, జిల్లాలో పంపిణీ శాతం తక్కువగా ఉండటంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం రేషన్ పంపిణీపై ప్రజల సంతృప్తి స్థాయి 84 శాతం మాత్రమే ఉందన్నారు. ఏపీఎస్ఆర్‌టిసి సేవల పనితీరును 90 శాతం కంటే ఎక్కువ స్థాయికి తీసుకువెళ్లేందుకు చర్యలు తీసుకోవాలని రీజినల్ మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. అన్న క్యాంటీన్ల విషయంలో సమయపాలన, పరిశుభ్రత, వేడి ఆహారం వడ్డించడం వంటి అంశాలు సానుకూలంగా ఉన్నప్పటికీ, నంద్యాలలో సెంట్రలైజ్డ్ కిచెన్ లేకపోవడంతో కర్నూలు లేదా కడప నుంచి ఆహారం రావడం వల్ల కొన్నిసార్లు వేడి తగ్గిపోవడం, వడ్డనలో ఆలస్యం జరుగుతున్నట్లు తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో క్యాంటీన్ల స్థలాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించారు. కేవలం రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి ఆశించిన స్థాయిలో ఫీడ్‌బ్యాక్ రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా తక్కువ రేటింగ్ ఉన్న మొదటి 10 విభాగాలు (బాటమ్–10) మరియు 75 శాతం కంటే తక్కువ రేటింగ్ పొందిన శాఖలను గుర్తించి వాటి పనితీరును మెరుగుపరచాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీఎస్ఆర్టిసి బస్ స్టేషన్లు, ఆర్ఓఆర్ సర్వే, పాట్‌హోల్స్, ట్రాన్స్‌పోర్ట్ ట్యాక్స్, వాహనం, యూరియా, ఇసుక, ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ మరియు సారథి సేవలు ఉన్నట్లు తెలిపారు. అలాగే మైనారిటీ వెల్ఫేర్, టెంపుల్ సర్వీసెస్, ఏపీ ఎండోమెంట్స్, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్, శానిటేషన్ (ఎంఏ ఉ యూడీ), కాలేజియేట్ ఎడ్యుకేషన్, హౌసింగ్, రిజిస్ట్రేషన్స్ మరియు ప్రభుత్వ ఆసుపత్రులు కూడా తక్కువ పనితీరు కనబరుస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. తక్కువ రేటింగ్ పొందిన అన్ని శాఖలు తమ పనితీరును మెరుగుపరచి ప్రజల నుంచి సానుకూల స్పందన పొందేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడం, ఉపాధ్యాయుల హాజరు, బోధన నాణ్యత, విద్యార్థుల పురోగతిపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలు మరియు ఇతర విద్యాసంస్థల్లో విద్యార్థుల అభ్యాస పురోగతిని తల్లిదండ్రులకు సమయానుకూలంగా తెలియజేయాలని తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖల పనితీరును కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్ల ఆధారంగా విశ్లేషించి గ్రేడింగ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మంచి పనితీరు కనబరుస్తున్న శాఖలను అభినందిస్తూ, ఇతర శాఖలు కూడా ఉత్తమ ప్రమాణాలను సాధించేలా కార్యాచరణ ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు. జిల్లాలోని 50 శాఖల పనితీరును విశ్లేషించి వాటికి గ్రేడింగ్ ఇచ్చారని. సహకార, అటవీ మరియు ఆహార శుద్ధి శాఖలు అత్యల్ప పనితీరుతో 'అ' గ్రేడ్‌లో నిలిచాయన్నారు. మత్స్యశాఖ, సెకండరీ హెల్త్ మరియు పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖలు 'ః' గ్రేడ్‌లో ఉన్నాయని. మార్కెటింగ్, పశుసంవర్ధక, ఇంధన, ఇంటర్మీడియట్ విద్య, పౌరసరఫరాలు, ఫైనాన్స్, మైన్స్ అండ్ జియాలజీ, స్వచ్ఛాంధ్ర, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్, సాంకేతిక విద్య మరియు సాంఘిక సంక్షేమ శాఖలు 'ం' మరియు 'ం+' గ్రేడ్‌లలో నిలిచాయని కలెక్టర్ తెలిపారు. పనితీరు అంచనాలకు సంబంధించిన మాస, త్రైమాసిక, వార్షిక డేటాను ఖచ్చితంగా నమోదు చేయాలని, అన్ని శాఖలు సమయానికి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లపై ప్రత్యేక దృష్టి సారించి జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక అవుట్‌రీచ్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి అందిన లబ్ధులను వివరించే కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత సమాచారం అందించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## ఏవికేఆర్ పాఠశాలను మోడల్ స్కూల్ గా ఎంపిక చేయడం సంతోషదాయకం...,

**పాఠశాలను అభివృద్ధి చేయడానికి సమీకృత కృషి అవసరం...,**

**తిరుపతి పార్లమెంట్ మైనార్టీ అధ్యక్షులు షేక్.జలీల్ అహ్మద్ వెల్లడి**




కోట : మార్చి 14 (శ్రీ చక్ర): గూడూరు నియోజకవర్గంలో స్థాయిలో కోట పట్టణంలో ఉన్న అల్లారెడ్డి వెంకట కృష్ణారెడ్డి (ఏవికేఆర్) పాఠశాలను మోడల్ పాఠశాల గా ఎంపిక చేయడం సంతోషదాయకంగా ఉందని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్,ఎంఈఓ ధారా. మస్తానయ్య,ప్రిన్సిపాల్ డి. కరుణాకర్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని ఏవీకేఆర్ పాఠశాలలో ఏవికేఆర్ ను మోడల్ స్కూల్ గా ఎంపిక చేయడంతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంటు మైనార్టీ నాయకులు షేక్.జలీల్ అహ్మద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో విద్యాభివృద్ధి కి నిరంతరం తోడ్పాటును అందిస్తుందన్నారు. గూడూరు డివిజన్ స్థాయిలో కోటలో ఉన్న ఏవీకేఆర్ ను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ సహకారంతో ఎంపిక చేయడం కోట పరిసర ప్రాంత విద్యార్థులకు అదృష్టం గా ఉందని భావిస్తున్నానన్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ ఈ పాఠశాలను ఇంటర్నేషనల్ స్టాండర్డ్,కార్పొరేట్ స్థాయిల్లో ఉండే విధంగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు అన్నారు. పాఠశాల విద్యార్థుల యొక్క తల్లిదండ్రుల బాధ్యత కూడా అవసరమని,విద్యార్థులను నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ పాఠశాలకు పలు కార్యక్రమాల నిమిత్తం గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ రావడం జరిగిందన్నారు. అనంతరం ఎంఈఓ ధారా. మస్తానయ్య మాట్లాడుతూ ఈ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడానికి ఉపాధ్యాయుల సహకారం కూడా ఎంతో అవసరమన్నారు,పాఠశాల అభివృద్ధి చేయడానికి సమీకృత కృషి అవసరం అన్నారు. ఇదే పాఠశాలలో గతంలో చదివిన మరి ఎంతోమంది విద్యార్థులు పలు రకాల రంగాల్లో ఉన్నత శ్రేణుల్లో ఉన్నారని గుర్తు చేశారు. గూడూరు నియోజకవర్గస్థాయిలో కోట స్కూల్ ను ఎంపిక చేయడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు అని తెలిపారు. కోట మండలానికి వచ్చే పాఠశాల నిధుల్లో మొట్టమొదటగా ఈ పాఠశాలకు ప్రాధాన్యత కల్పిస్తామని ఎంఈఓ తెలిపారు. అనంతరం ఏ వి కే ఆర్ పాఠశాల ప్రిన్సిపల్ డి.కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఈ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని, ఫిజిక్స్,కెమిస్ట్రీ సబ్జెక్టులకు ఉపాధ్యాయులు లేకపోవడంతో బయట ఉన్న మరొక స్కూల్ నుండి ఆయా సబ్జెక్టు టీచర్లను తీసుకుని వచ్చి విద్యార్థులకు బోధనను అందించినట్లు తెలిపారు.

## నూతనంగా గణేష్ ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రానిక్ షోరూం ప్రారంభం..,

### హాజరైన నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి,పలగాటి భాస్కర్ రెడ్డి,మద్దాలి సర్వోత్తమ రెడ్డి..,



కోట : మార్చి 14 (శ్రీ చక్ర):కోట మండలంలోని ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లే ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు సమీపంలో గణేష్ ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రానిక్ షోరూమ్ ను నూతనంగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా శనివారం గణేష్ ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రానిక్ షో రూమ్ ను టీడీపీ నాయకులు నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి, టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి,మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ అధినేత మద్దాలి. సర్వోత్తమ రెడ్డి లు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. అనంతరం నల్లపరెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కోట, వాకాడు,చిట్టమూరు మండలాల ప్రజలు గణేష్ ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రానిక్ షో రూమ్ లో టీవీ,ఏసి,ఫ్రిడ్జ్,తదితర లాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులో ఉన్నాయని,ఇకమీదుట నెల్లూరు లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.తీర ప్రాంత గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే రేట్లు కు గణేష్ ఎంటర్ప్రైజెస్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి సాయి లీల ఆధ్వర్యంలో అందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు .అంతేకాకుండా అతి తక్కువ డౌన్ పేమెంట్,ఈఎమ్ఐసౌకర్య ంకూడాఅందు బాటులోఉన్నాయని తెలియజేశారు .ఇలాంటి అవకాశాన్ని ప్రతి ఒక్క కస్టమర్ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి,టిడిపి పార్టీ మండల అధ్యక్షులు పలగాటి భాస్కర్ రెడ్డి, మద్దాలి చారిటబుల్ ట్రస్ట్ అధినేత మద్దాలి.సర్వోత్తమ రెడ్డి,తూపిలి రాధాకృష్ణారెడ్డి ,కోట ఉపసర్పంచ్ గాది భాస్కర్,బిజెపి నాయకులు వల్లీప్రసాద్,పేర్నేటి కిరణ్,గణేష్ ఎంటర్ప్రైజెస్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి,సాయి లీల దంపతులు,తదితర షోరూం మార్కెటింగ్ సిబ్బంది ఉన్నారు

## పది పరీక్షలకు సర్వం సిద్ధం: జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్ కుమార్



తిరుపతి,మార్చి 15(శ్రీచక్ర):తిరుపతి జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ? మార్చి 2026కు సంబంధిం చి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా విద్యాశాఖాధి. కారి కె.వి.ఎన్ కుమార్ తెలిపారు. ఈ పరీక్షలు మార్చి 16 నుండి ఏప్రిల్ 1, 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు నిర్వహించబడనున్నాయని వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా ఈసారి మొత్తం 31,334 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 29,165 మంది, సప్లిమెంటరీ (వన్స్ ఫెయిల్డ్) విద్యార్థులు 1,178 మంది, అలాగే ఒఖూూూ విద్యార్థులు 991 మంది ఉన్నారు.రెగ్యులర్ విద్యార్థులలో బాలురు 14,027 మంది, బాలికలు 12,631 మంది కలిపి మొత్తం 26,658 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.డివిజన్ వారీగా విద్యార్థుల వివరాలుజిల్లాలోని నాలుగు విద్యా డివిజన్లలో విద్యార్థుల సంఖ్య ఈ విధంగా ఉంది. గూడూరు డివిజన్:మొత్తం 9,217 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 8,314 మంది రెగ్యులర్, 553 మంది సప్లిమెంటరీ, 350 మంది ఒఖూూూ విద్యార్థులు ఉన్నారు. పుత్తూరు డివిజన్:మొత్తం 7,309 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారు. ఇందులో 6,758 మంది రెగ్యులర్, 197 మంది సప్లిమెంటరీ, 354 మంది ఒఖూూూ విద్యార్థులు ఉన్నారు.తిరుపతి డివిజన్:ఈ డివిజన్లో అత్యధికంగా 12,271 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 11,586 మంది రెగ్యులర్, 398 మంది సప్లిమెంటరీ, 287 మంది ఒఖూూూ విద్యార్థులు ఉన్నారు.రైల్వే కోడూరు డివిజన్:మొత్తం 2,537 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. వీరిలో 2,507 మంది రెగ్యులర్ విద్యార్థులు, 30 మంది సప్లిమెంటరీ విద్యార్థులు ఉన్నారు.

## సూళ్లూరుపేటలోని శ్రీ వెంకటేశ్వర జువెలర్స్ షాపులో భారీ దోపిడి

సూళ్లూరుపేట,మార్చి14(శ్రీచక్ర):తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని కచేరి వీధిలోనీ శ్రీ వెంకటేశ్వర జువెలర్స్లో శనివారం మధ్యాహ్న సమయంలో షాపులో దోపిడి జరిగింది. ఓ దుండగుడు కొనుగోలు చేస్తున్నట్లుగా నటిస్తూ కొంతసేపు అక్కడే తిరిగాడు.అనంతరం ఒక్కసారిగా షాపు యజమాని కళ్లలో కారం పొడి చల్లి బంగారు నగలను పట్టుకెళ్లాడు.కారం పొడి వల్ల యజమాని కొంతసేపు ఏమీ చూడలేని పరిస్థితి ఏర్పడడంతో దుండగుడు ఆ అవకాశాన్ని వినియోగించుకుని షాపులో ఉన్న సుమారు రూ.30 లక్షల విలువైన 916హల్మార్క్ బంగారు నగలను అపహరించుకుని అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ ఘటనతో కచేరి వీధి ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేగింది.సమాచారం అందుకున్న వెంటనే సూళ్లూరుపేట పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. షాపు యజమాని మరియు అక్కడున్న వారిని విచారించారు. అలాగే పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలిస్తూ దుండగుడిని గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఘనంగా జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





వరదయ్యపాలెం మార్చ్ 14(శ్రీ చక్ర) తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్య పాల్యం మండలం నందు ఈరోజు జనసేన నాయకులు మరియు టీడీపీ బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించి కేక్ కటింగ్ చేయడం జరిగింది అనంతరం ఎ ఐ యం ఫర్ సేవ ఆశ్రమం నందు 50ఎిణ ల బియ్యం ప్లేట్స్, నిత్యావసర సరకులు అందచేయడం జరిగింది.అనంతరం జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి తడ శ్రీనివాసులు మాట్లాడుతూ జనసేన పార్టీ స్థాపించి నేటికి 13వ సంవత్సరాలు జనసేన పార్టీ అధినేత మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిజాయతీ సమాజంలో మార్పు కోసం నిరంతరం ప్రజల సమస్యలే దేంగా ప్రజలకు అండగా నిలబడుతున్న నాయకుడు కొరితల పవన్ కళ్యాణ్ అలాంటి నాయకుడు అడుగుజాడల్లో నడుస్తున్న మాలాంటి నాయకులు అందరం కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు జానకిరామయ్య,విజయ్ కుమార్,శ్రీను,శ్రీధర్,దొడ్డి శేఖర్, శేఖర్,సాగర్,చిరంజీవి,లోహిత్,సాయి,టీడీపీ నాయకులు టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ నిర్మల్,శ్రీను నాయుడు డీవీఎంసీ మెంబెర్ గుత్తి త్యాగరాజు,భవన నిర్మాణ కార్మిక నాయకుడు కోటి, బీజేపీ దిలీప్,మురళి,పురుషోత్తం, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కోట లో అందుబాటులో నాణ్యమైన ఎలక్ట్రానిక్ వస్తువులు




కోట : మార్చి 14 (శ్రీ చక్ర):ప్రస్తుతం కోట పట్టణంలో ప్రజలకు కావాల్సిన నిత్య అవసరాలైనటువంటి ఎలక్ట్రానిక్ సామాగ్రి అందుబాటులో ఉన్నాయని తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం కోట మండలంలోని ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లే ఆర్ అండ్ బి మెయిన్ రోడ్డు సమీపంలో గణేష్ ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రానిక్ షోరూమ్ ను తిరుపతి పార్లమెంట్ మైనారిటీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్,ె ఎన్నక్క చెరువు ఆయకట్టు అధ్యక్షులు నెల్లూరు మోహన్ రెడ్డి, వెంకన్నపాలెం పంచాయతీ సర్పంచ్ కొకర్ల మధు యాదవ్ ల చేతులుమీదుగా నూతనంగా ప్రారంభించడం జరిగింది.అనంతరం షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ కోట, వాకాడు,చిట్టమూరు మండలాల ప్రజలు గణేష్ ఎంటర్ప్రైజెస్ ఎలక్ట్రానిక్ షో రూమ్ లో టీవీ,ఏసి,ఫ్రిడ్జ్,తదితర లాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అందుబాటులో ఉన్నాయని,ఇకమీదుట నెల్లూరు లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు.తీర ప్రాంత గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే రేట్లు కు గణేష్ ఎంటర్ప్రైజెస్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి,సాయి లీల ఆధ్వర్యంలో అందించేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు.అంతేకాకుండా అతి తక్కువ డౌన్ పేమెంట్,ఈ ఎమ్ ఐ సౌకర్యం కూడా అందుబాటులో ఉన్నాయని,గణేష్ ఎంటర్ప్రైజెస్ అధినేత చంద్రశేఖర్ రెడ్డి,సాయి లీల దంపతులు,పెన్నక్క చెరువు ఆయకట్టు ప్రెసిడెంట్ నెల్లూరు మోహన్ రెడ్డి,వెంకన్నపాలెం సర్పంచ్ కొకర్ల మధు యాదవ్, ఎంపిటిసి లు షేక్.షంషుద్దీన్,దారా.సురేష్, నౌషద్ బాష,తదితర షోరూం మార్కెటింగ్ సిబ్బంది ఉన్నారు.

## ప్రజాసమస్యలు పారదర్శకత రాజకీయం జనసేన సొంత

**జనసేన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్**
**ఆవిర్భావం సందర్భంగా జనసేన సభ్యత్వాలు ఉచితం**
**గ్రామ గ్రామాన రెపరెపలాడిన జనసేన జెండాలు**
**ఉత్సాహంగా ఉల్లాసంగా జనసేన ఆవిర్భావం దినోత్సవ వేడుకలు**
**పలుచోట్ల కేక్స్ కటింగ్ లు, స్వీట్లు పండ్లు పంపిణీ**



కాజులూరు, మార్చి 14( శ్రీచక్ర)జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజా సమస్యలు ,పారదర్శకత రాజకీయంతోపాటు సామాజిక న్యాయం కోసం నిరంతరం పనిచేస్తుందని రామచంద్రపురం నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని కాజులూరు మండలం బంధనపూడిలో జనసేన యువనేత ,డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు దేగల నాగేంద్ర ఏర్పాటుచేసిన ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ చేసి అనంతరం ప్రసంగించారు.ఈసందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు, సిద్ధాంతాలకు అనుగుణంగానే పార్టీ పెట్టిన నాటినుండి నేటి వరకు ప్రజా సమస్యల పోరాటంలో ముందుంటూ జనసేనపార్టీ ఎదుగుదలను కూడా పక్కనపెట్టి రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ఏర్పాటు కోసం కృషి చేసి రాష్ట్రాన్ని వైసిపి కబంధ హస్తాలు నుండి కాపాడు కోగలిగామన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానిగా, పార్టీ యువనేతగా నాగేంద్ర జనసెన సభ్యత్వాలు నమోదులో తాను చూపుతున్న ఉత్సాహం, నేతల ఫొటోలతో స్క్రీన్ ఏర్పాటుచేసి మరీ పబ్లిసిటి చేస్తూ పార్టీ కోసం చేస్తున్న కృషి,సేవలను ఇంచార్జి చంద్రశేఖర్ కొనియాడారు.జనసేన యువనేత నాగేంద్ర మాట్లాడుతూ ఇప్పటికే 50 శాతం రాయితీ తో సభ్యత్వాలు చేస్తుండగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని ఈరోజు జనసేన సభ్యత్వాలు చేయించుకోదలచిన వారికి తానే పూర్తిగా సొమ్ములు చెల్లించి ఉచితంగా నమోదుచేయించనున్నట్లు ప్రకటించారు.ఇది కేవలం రోజు కూలీ చేసుకునే వారిని దృష్టిలో ఉంచుకుని జనసేన కోసం బడుగు బలహీన వర్గాల్లో ఆశక్తి ఉండి ఉత్సాహం వంతులై యువతను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం తీసుకున్నానని నాగేంద్ర పేర్కొన్నారు. మనం ఇక్కడ జనసేన జెండా ఎగరవేస్తున్నామంటే ఒక అదృష్టంగా భావించాలని నాగేంద్ర పేర్కొన్నారు అవకాశం ఇచ్చిన ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖరకు నాగేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. దీంతో పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నియోజకవర్గంలో గ్రామ గ్రామాన జనసేన శ్రేణులు జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేసి ఆయాచోట్ల కేకులు కట్ చేసి,పండ్లు స్వీట్లు పంపిణీ చేసే తమ తమ అభిమానాన్ని చాటుకున్నారు . దీంతో శనివారం గ్రామ గ్రామాన నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండాలు రెపరెపలాడాయి. ఈ కార్యక్రమంలో బందనపూడి గ్రామ సర్పంచ్ దేగల తిరుమల వేణి, సత్యనారాయణ,జనసేన మండల యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ, జనసేన నాయకులు కొండ్రెడ్డి శ్రీనివాసరావు, సంపత్, పోలిశెట్టి పెదబాబు, స్వరూప్, కొమ్మిరెడ్డి సురేష్, మట్టా దుర్గా రావు,పడాలలోవరాజు, కొండ్రెడ్డి సత్యం నాయుడు, జక్కంపూడి బాబులు,చవ్వాకుల సత్తిబాబు,రుద్రపాటి శామ్యూలు, మాగాపు దొరబాబు, సలాది పుష్పావతి, పలువురు జనసేన శ్రేణులతో పాటు కూటమి నాయకులు భారి స్థాయిలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వారందరికీ నాగేంద్ర విందు భోజనం ఏర్పాటు చేశారు.



## చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు




వరదయ్యపాలెం,మార్చి14(శ్రీచక్ర):సత్యవేడు నియోజకవర్గం,వరదయ్య పాలెం మండలంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం చేశారు.చిరంజీవి యాదవ్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అదేశాల మేరకు వరదయ్యపాళెం మండలంలో ప్రతి గ్రామం లోను ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగలా జరుపుకుంటున్నామని అందులో భాగంగా మండల కేంద్రంలో అన్నదానం చేస్తున్నామన్నారు.క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం చేసి,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ సత్తా చాటుతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తులసి,ప్రధాన కార్యదర్శి వెంకటేష్,వినోద్,చెంగయ్య,పవన్,మునిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక వేత్త గంగా ప్రసాద్ ను కలిసిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం





వరదయ్యపాలెం మార్చ్ 14(శ్రీ చక్ర) శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ ఇంటి గృహ ప్రవేశం లో ఎమ్మెల్యేప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్ ను సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఇద్దరి మధ్య సత్యవేడు నియోజకవర్గంలో తాజా రాజకీయాల పై చర్చ జరిగినట్లు సమాచారం.అంతకుముందు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఇంటి గృహ ప్రవేశం లో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పాల్గొన్నారు.కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులకు ఈ సందర్భంగా సత్యవేడు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు.

## కోలంకలో ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవం




కాజులూరు, మార్చి 14( శ్రీచక్ర)జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవంసందర్భంగా జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకన్న ఆధ్వర్యంలో కోలంక గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది.కోలంక పంచాయితీ ఆవరణలో ఆ వీధి రామాలయం దగ్గర జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ వేడుకలు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కాజులూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకన్న, కోలంక సొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు, గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు బొండా వెంకటేశ్వర రావు, జనసేన నాయకులు ఈత మోహన్ రావు, బొండా సూర్యనారాయణ, మేడిశెట్టి శంకర కృష్ణ, దూడల రామగంగర రావు, కంబాల తతబ్బాయు, మరెళ్ళ నాగేశ్వరరావు, కంబాల వీరబాబు, కంబాల సత్యనారాయణ, జానా వర ప్రసాద్, పి.రాజు, సిరిగినెడీ తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులతో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం.పార్టీ జెండా ఆవిష్కరించిన ఇంచార్జి పోలిశెట్టి.



రామచంద్రపురం, మార్చి 14( శ్రీచక్ర)రామచంద్రపురం పట్టణంలో గల జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో,జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీపోలిశెట్టి చంద్రశేఖర్ అధ్యక్షతన జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఆపార్టీ శ్రేణులతో కలిసి జనసేన పార్టీ జెండా ఆవిష్కరించారు . ఈసందర్భంగా ఇంచార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలతో ప్రజాసమస్యలు పారదర్శకత రాజకీయం చేస్తూ ముందుకు సాగడమే ప్రధాన ఎజెండాగా తమ అధినేత పవన్ కళ్యాణ్ వెళుతున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ఒకరుకొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## లోక్ అదాలత్ లో 417 కేసులు పరిష్కారం





రామచంద్రపురం, మార్చి 14( శ్రీచక్ర) లోక్ అదాలత్ లో 417 కేసులు పరిష్కారం అయ్యాయని రామచంద్రపురం మండలం లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేశ్వరరావు అన్నారు .శనివారం నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం దీనికి చట్టబద్ధమైన హోదా ఉందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇచ్చే తీర్పులు అంతిమమైనవి, సివిల్ కోర్టు ఇచ్చే డిక్రీలు గా పరిగణించబడతాయని అన్నారు. కేసులు రాజీ పరిష్కారానికి మీడియేషన్ శిక్షణ పొందిన నలుగురు న్యాయవాదులను కూడా నియమించామన్నారు. ఈ లోక్ అదాలత్ లో సివిల్ కేసులు 57,క్రిమినల్ కేసులు 360 మొత్తం కలిపి 417 కేసులు పరిష్కారం అయ్యాయని అన్నారు . వీటి విలువ రూ.2,కోట్ల 82 లక్షల, 28,వేల 810 రూపాయలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి .నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉండవల్లి గోపాలరావు ,బొడ్డు వరాహ నరసింహమూర్తి , న్యాయవాదులు, దొమ్మల పాటి సత్యనారాయణ, కటకం అబ్బురామ్, మండ సత్తి రెడ్డి, సిబ్బంది సుభాషి ,వాసు, తదితర కక్షిదారులు పాల్గొన్నారు.

## యువ భారత్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష మెటీరియల్ పంపిణీ



మార్కాపురం మార్చి 14 ( శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా పెద్దారవీడు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న సుమారు 60 మంది బాలబాలికలకు యువభారత్ సొసైటీ ఆధ్వర్యంలో పరీక్ష మెటీరియల్ ప్యాడ్, పెన్నులు పెన్సిల్స్ మరియు జామెంట్రీ బాక్స్ లను అందించారు. యువ భారత్ సొసైటీ కార్యదర్శి వాయిరీ రామక్రిష్ణ మాట్లాడుతూ యువ భారత్ నేతృత్వం లో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అదే విధంగా ఈ రోజు పెద్దారవీడు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులను ప్రోత్సహిస్తూ పరీక్షా కిట్ల ను అందజేయడం జరిగింది, పదో తరగతి విద్యార్థులు ఉత్తీర్ణులై ఉన్నతమైన చదువులు చదివి వారు చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి, దేశానికి ఉపయోగపడాలని విద్యార్థులకు సూచించారు, అలానే పేద విద్యార్థులకు ఈ సొసైటీ ఎప్పుడు అండగా ఉంటుందని అలానే ఉన్నతమైన చదువులకు సహకరిస్తుందని మున్ముందు అనేక కార్యక్రమాలు చేస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలలో పేద విద్యార్థుల కోసం పదవ తరగతి పరీక్షల దృష్ట్యా అవసరమైన మెటీరియల్ అందించినందుకు సహకరించిన గొట్టం రామనారాయణ రెడ్డి, తిరుమల రెడ్డి ఆంజనేయ రెడ్డి, గాజుల పల్లి శ్రీను, గోగులమూడి బ్రహ్మా రెడ్డి, జ్యోతి రాజు, వేసపోగురామయ్య, కొలిపేర సాయి, బత్తుల పాలంకయ్య మరియు పాఠశాల సిబ్బందికి సొసైటీ అధ్యక్షులు జి వి రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## 10వ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ మహబూబ్ వలి





మార్కాపురం కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ.నాయకులు. షేక్ . మహబూబ్..వ.లి.ఈరోజు.తుమ్మలచెరువు జిల్లా పరిషత్ హై స్కూల్ నందు సందర్శించి. విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడుతూ 2025 26 సంవత్సరానికి పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ఇవ్వనన్నట్లు ఈ సందర్భంగా ఆయన అన్నారు మొదటి బహుమతిగా 10,000 రెండో గోమతిగా 6000 మూడవ బహుమతిగా 4000 రూపాయలు ఎవరన్నట్లు సందర్భంగా అన్నారు. మహబూబ్ వలి అంతర్జాతీయ జాతీయ రాష్ట్రస్థాయిలో మొత్తము11.4అవార్డులుసాధించారని పలువురు కొనియాడారు ఇలాంటి సేవా కార్యక్రమాలు రానున్న రోజుల్లోసామాజికపరంగా మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు షేక్ మహబూబ్ హోలీ సే సేవా కార్యక్రమాలు గుర్తించిన పలువురు సామాజిక వేత్తలు జర్నలిస్టు మిత్రులు.ఆయనకు ఎన్నో సన్మానాలుఅభినందనలుఅల్లూరు తెలియజేశారుకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టీచింగ్ నాన్ టీచింగ్ ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఘనంగా జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మార్కాపురం మార్చి 14 (శ్రీ చక్ర (మార్కాపురం :జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మార్కాపురం నియోజకవర్గంలో శనివారం.ఘనంగా.నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్.ఆధ్వర్యంలోనిర్వహించిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇమ్మడి కాశీనాథ్ మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. పార్టీ అధినేత ఆశయాలను గ్రామస్థాయిలో ప్రతి కార్యకర్త ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టే కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని సూచించారు.ప్రజల సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి నాయకులు,



కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని అన్నారు. పార్టీ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరణ, కేక్ కట్టింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం కార్యకర్తలు పార్టీ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి నూనె వెంకట సురేష్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పీడి ప్రసాద్, తర్లుపాడు మండల అధ్యక్షుడు చేతుల శ్రీనివాసులు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పాలకమండలి సభ్యులు విజయరావు నరసింహారావు, శ్రీ మార్కండేయ స్వామి ఆలయ పాలకమండలి సభ్యులు శిరిగిరి శ్రీనివాస్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు విరిశెట్టి శ్రీనివాస్, మార్కాపురం నియోజకవర్గ నాయకులు ఉమ్మడి రవీంద్ర (అడ్వకేట్), బెల్లంకొండ గోపి, కంభం వెంకటరమణ, పిన్నెబోయిన శ్రీనివాసులు, షేక్ ఖాసింవలి, వీర మహిళలు పిన్నెబోయిన లక్ష్మీరాజ్యం, పూజ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ కొరత వేళ బ్లాక్ మార్కెటింగ్..

## ఆరుగురు అరెస్ట్.. 24 మందిపై ఎఫ్ఐఆర్

పశ్చిమాసియా దేశం ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దేశాల యుద్ధం కారణంగా హార్ముజ్ జలసంధిగుండా చమురు రవాణాకు అంతరాయం ఏర్పడింది. ఈ ప్రభావం మన దేశంపై కూడా పడింది. ప్రభుత్వం గ్యాస్ కొరత లేదని చెబుతున్నప్పటికీ దేవవ్యాప్తంగా గ్యాస్ కొరత స్పష్టంగా కనబడుతున్నంది. ఇదే అదనుగా భావించి పలువురు గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌లు సిలిండర్‌లను బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఉత్తరప్రదేశ్‌లోని ఆహార, పౌరసరఫరాల శాఖ కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్ గోదాంలలో సోదాలు



నిర్వహించింది. లక్నో సిటీలో మొత్తం 1,483 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించి 24 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసింది. అందులో నాలుగు ఎఫ్ఐఆర్‌లు గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లపై, మరో 20 ఎఫ్ఐఆర్‌లు ఇతర వ్యక్తులపై నమోదయ్యాయి. ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. అయితే రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదని యూపీ ఆహార, పౌరసరఫరాల శాఖ స్పష్టంచేసింది.'పశ్చిమాసియాలో యుద్ధం నేపథ్యంలో చమురు రవాణాకు ప్రధాన వనరు అయిన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. దాంతో చమురు రవాణా నౌకలు నిలిచిపోయాయి. ఫలితంగా దేశంలో గ్యాస్ కొరత ఏర్పడిందని పుకార్లు వ్యాపించాయి. దాంతో జనం తమదగ్గర నిండు సిలిండర్‌లు ఉన్నా ఖాళీ సిలిండిర్‌లను నింపించుకోవడం కోసం బుకింగ్‌లకు ఎగబెడ్డారు. ఈ డిమాండ్‌ను ఆసరాగా చేసుకుని పలువురు డిస్ట్రిబ్యూటర్‌లు గ్యాస్ సిలిండర్‌లను బ్లాక్ మార్కెట్‌కు తరలించారు. అడిగినంత సొమ్ము చెల్లించిన వారికి బ్లాక్‌లో గ్యాస్ సిలిండర్‌లను విక్రయిస్తున్నారు. ఫలితంగా రాష్ట్రంలో కృత్రిమ కొరత ఏర్పడింది' అని యూపీ పౌరసరఫరాల శాఖ తెలిపింది.

# 10 క్షిపణులు పరీక్షించిన ఉత్తర కొరియా

సియోల్: ఉత్తర కొరియా ఇవాళ తూర్పు జలాల్లోకి 10 బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించినట్లు దక్షిణకొరియా వెల్లడించింది. అమెరికాతో దక్షిణకొరియా సంయుక్త సైనిక విన్యాసాల్లో పాల్గొన్న నేపథ్యంలో ఉత్తర కొరియా తాజాగా క్షిపణి పరీక్షకు పూనుకున్నది. ఉత్తర కొరియా రాజధాని ప్యోంగ్‌యాంగ్ సమీపం నుంచి ఆ క్షిపణులను ఫైర్ చేసినట్లు దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ తెలిపారు. అయితే ఆ క్షిపణులు ఎంత దూరం ప్రయాణించాయో తెలియదు. ఎనకామిక్ జోన్ సమీపంలో ఆ క్షిపణులు పడినట్లు జపాన్ రక్షణ మంత్రి పేర్కొన్నారు. ఉత్తర కొరియా నిర్వహించిన క్షిపణి పరీక్షల సమాచారాన్ని జపాన్, అమెరికాతో ఎప్పటికప్పుడు పంచుకున్నట్లు దక్షిణ కొరియా వెల్లడించింది. ఉత్తర కొరియా పరీక్షించిన క్షిపణులు సుమారు 340 కిలోమీటర్ల దూరం ప్రయాణించినట్లు జపాన్ రక్షణ శాఖ వెల్లడించింది.



## కటకం వారి వివా. మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా తనయుడు కృష్ణచైతన్య



మార్కాపురం మార్చి 14 (శ్రీ చక్ర)మార్కాపురం.విజయవాడ నగరంలో భవానిపురం ఎన్ కన్వెన్షన్ నందు శే"కటకం ప్రసాద్,జ్యోష్ణ కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులు అయిన డాక్టర్ హిమని,డాక్టర్ శ్రీ హర్ష ను ఆశీర్వదించినగిద్దలూరుమాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణచైమరియు తదితరులు పాల్గొన్నారు.

## 10 వ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్: బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి



మార్కాపురం మార్చి 14 శ్రీ ( చక్ర)మార్కాపురం ×అమరావతి: ఈ నెల 16 వ తేదీ సోమవారం నుంచి ప్రారంభం కానున్న 10 వ తరగతి పబ్లిక్ పరీక్షల సంద ర్భంగా విద్యార్థులకు బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామ చంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల్లో ఎక్కడ కూడా ఒత్తిడికి గురి గాకుండా, ప్రశాంతత,ఏకాగ్రత, ఆత్మవిశ్వాసంతో పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. సంవత్సరం పొడవునా చేసిన కృషి ఫలితాన్ని చూపించే సమయం ఇదేనని, ప్రతి విద్యార్థి ప్రశాంతంగా ప్రశ్నపత్రాన్ని సమాధానపరిచి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులు తమ ఆరోగ్యంపై.ప్రత్యేకశ్రద్ధ. తీసుకోవాలని ఆయన సూచించారు. పరీక్షలకు వెళ్లే ముందు తగినంత నీరు తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవడం వంటి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు.ప్రతి విద్యార్థి ప్రశాంతంగా పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆశిస్తూ,తల్లిదండ్రులుమరియుఉపాధ్యాయుల కూడా.విద్యార్థులకు ధైర్యం చెప్పి వారికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి కోరారు.

## అల్లాకుల వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా,జంకే



మార్కాపురం మార్చి 14 (శ్రీ చక్ర)మార్కాపురం పట్టణంలోని ఎస్టేట్ నందు సుబ్బారావు,ఆదిలక్ష్మి గార్ల కుమార్తె వివాహ మహోత్సవానికి హాజరుఅయి నూతన వధూవరులను ఆశీర్వదించిన గిద్దలూరు.మాజిశాసన సభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు గారు,మార్కాపురం మాజి శాసనసభ్యులు జంకే వెంకటరెడ్డి గారు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడి విశ్రాంతి తీసుకున్నవ్యక్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట్ రెడ్డి

మార్కాపురం మార్చి 14 (శ్రీ చక్ర) మార్కాపురం మండలం వేములకోట.జంకె మోహన్ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో స్వల్ప గాయాలతో వారి నివాసంలో.విశ్రాంతి. తీసుకుంటున్నారు ఈ విషయం తెలిసిన వెంటనే మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి గారు వారి నివాసంకు వెళ్లి పరామర్శించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పిన.. ఏపీఐఐసీ మాజీ చైర్మన్ నెల్లూరు పార్లమెంట్ వైఎస్ఆర్ సీపీ పరిశీలకులు మార్కాపురం మాజీ శాసనసభ్యులు శ్రీ జంకె వెంకటరెడ్డి గారు



# రోజూ ఇదో చెంచా తింటే .. చిరుత పులిలా చెలరేగిపోతారు!



అవిసె గింజలు, చిన్నవిగా కనిపించే ఈ గింజలు, ఆరోగ్యానికి చేసే మేలు మాత్రం చాలా గొప్పది. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, ఫైబర్, లిగ్నాన్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. అందుకే వీటిని సూపర్ ఫుడ్ అని కూడా అంటారు. అనేక రోగాలను తగ్గించే గుణాలు ఈ గింజల్లో ఉన్నాయి. రోజూ ఒక చెంచా అవిసె గింజల పొడిని తీసుకోవడం వలన మన శరీరానికి ఎన్నో విధాలుగా మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి మన గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. దీనివల్ల రక్తనాళాలు ఆరోగ్యంగా ఉంటాయి, రక్తపోటు నియంత్రణలో ఉంటుంది, గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.! జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో చాలా ముఖ్యమైనది. ఇది మలబద్ధకాన్ని నివారిస్తుంది, పేగు కదలికలను సులభతరం చేస్తుంది, జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాకుండా, ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన అతిగా తినడం తగ్గుతుంది, బరువు నియంత్రణలో కూడా సహాయపడుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఈ గింజలలోని ఫైబర్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఫైబర్ ఆహారం నుండి చక్కెరను నెమ్మదిగా రక్తప్రవాహంలోకి విడుదల చేస్తుంది, దీని వలన రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరగకుండా ఉంటాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది: అవిసె గింజలలో ఫైబర్ , ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఈ రెండూ బరువు తగ్గడానికి సహాయపడతాయి. ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది, దీని వలన తక్కువ ఆహారం తీసుకుంటాము. ఆరోగ్యకరమైన కొవ్వులు జీవక్రియను పెంచుతాయి . కొవ్వును కరిగించడంలో సహాయపడతాయి. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చర్మం , జుట్టు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తాయి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు చర్మాన్ని తేమగా ఉంచుతాయి, పొడిబారకుండా చేస్తాయి . చర్మం మృదువుగా మరియు కాంతివంతంగా ఉండటానికి సహాయపడతాయి. యాంటీఆక్సిడెంట్లు చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి, వృద్ధాప్య ఛాయలను తగ్గిస్తాయి . చర్మ వ్యాధులను నివారిస్తాయి. అలాగే, అవిసె గింజలు జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తాయి, జుట్టును బలంగా , ఆరోగ్యంగా ఉంచుతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ సమస్యలను తగ్గిస్తుంది. అవిసె గింజలలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు , లిగ్నాన్స్ ఉంటాయి. ఈ రెండింటికి శోథ నిరోధక లక్షణాలు ఉన్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. దీర్ఘకాలిక మంట అనేక ఆరోగ్య సమస్యలకు కారణమవుతుంది, అవిసె గింజలు దీన్ని నివారించడంలో సహాయపడతాయి. కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ వంటి సమస్యలు ఉన్నవారికి అవిసె గింజలు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: అవిసె గింజలలో యాంటీఆక్సిడెంట్లు , పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. బలమైన రోగనిరోధక వ్యవస్థ వ్యాధులు , ఇన్ఫెక్షన్ల నుండి మనల్ని రక్షిస్తుంది. హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరుస్తుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ ఉంటాయి. ఇవి ఫైటోఈస్ట్రోజెన్‌లు, ఇవి శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ లాగా పనిచేస్తాయి. లిగ్నాన్స్ మహిళల్లో హార్మోన్ల సమతుల్యతను మెరుగుపరచడంలో సహాయపడతాయి, ముఖ్యంగా రుతుక్రమం ఆగిన తర్వాత వచ్చే సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. క్యాన్సర్ నివారణకు సహాయపడుతుంది: అవిసె గింజలలో లిగ్నాన్స్ , యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ రెండింటికి క్యాన్సర్ నివారణ లక్షణాలు ఉన్నాయి. కొన్ని అధ్యయనాల ప్రకారం, అవిసె గింజలు రొమ్ము క్యాన్సర్, ప్రోస్టేట్ క్యాన్సర్, పెద్దప్రేగు క్యాన్సర్ వంటి కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ విషయంలో మరింత పరిశోధన అవసరం. ఎలా తీసుకోవాలి: అవిసె గింజల పొడిని రోజుకు ఒక చెంచా తీసుకోవడం చాలా సులభం. మీరు దీన్ని వివిధ రకాలుగా తీసుకోవచ్చు. దీనిని స్మూతీలలో కలుపుకోవచ్చు. పెరుగు లేదా ఓట్‌మీల్‌లో కలిపి తీసుకోవచ్చు. సలాడ్‌లు లేదా కూరగాయలపై చల్లుకోవచ్చు. బేకింగ్ వంటకాల్లో ఉపయోగించవచ్చు. నేరుగా నీటితో కలిపి తీసుకోవచ్చు. అయితే అవిసె గింజలను ఎప్పుడూ వేయించకుండా లేదా వేడి చేయకుండా తీసుకోవాలి. వేడి చేస్తే వాటిలోని పోషకాలు తగ్గిపోతాయి. ఈ పొడిని నిల్వ చేయడానికి గాలి చొరబడని కంటైనర్‌లో రిఫ్రిజిరేటర్‌లో ఉంచాలి. అవిసె గింజల పొడిని తీసుకునేటప్పుడు తగినంత నీరు త్రాగాలి, ఎందుకంటే అవి ఫైబర్ అధికంగా కలిగి ఉంటాయి. మీరు ఏదైనా వైద్యపరమైన సమస్యలతో బాధపడుతుంటే లేదా మందులు వాడుతుంటే, అవిసె గింజల పొడిని తీసుకునే ముందు మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.

# పరగడుపున ఈ నీళ్లను తాగితే... షుగర్ తో పాటు వంద రోగాలకు స్వస్తి!

ఆరోగ్యమే మహాభాగ్యం అంటారు. ఆరోగ్యంగా ఉండాలి అనుకునేవారు ప్రతిరోజు మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే దినుసులను గురించి తెలుసుకొని వాటిని ఉపయోగించాలి. అలా మనకు ఆరోగ్యాన్ని ఇచ్చే వాటిలో మెంతులు ఒకటి. మెంతులను రాత్రి నీళ్లలో నానబెట్టి తెల్లవారుజామున తాగితే అనేక అనారోగ్య సమస్యలు దూరమవుతాయి. మెంతులు మీ డయాబెటిస్ ను కంట్రోల్ చేస్తుంది. బరువు పెరగకుండా నిరోధిస్తుంది. మీ ఆకలిని అదుపులో ఉంచుతుంది. మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. మెంతి గింజల నీటితో ఆరోగ్యం ప్రతిరోజు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మెంతి గింజలను రాత్రిపూట నానబెట్టి పరగడుపున తాగితే మీ జీవక్రియ వేగవంతం కావడమే కాకుండా రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రించేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం పరగడుపున మెంతి గింజల నీళ్లను తాగితే జీర్ణ క్రియ మెరుగుపడుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థలోని ఆహార కదలికలను ప్రోత్సహించడంతోపాటు మలబద్ధకాన్ని నివారిస్తాయి. బరువును తగ్గించే మెంతి గింజల నీళ్ళు రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడమే కాకుండా డయాబెటిస్ ను కంట్రోల్ లో ఉంచుతుంది. మెంతి గింజల నీరు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది .మెంతి గింజలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడానికి, గుండె జబ్బులను నివారించడానికి ఉపయోగపడుతుంది. మెంతి గింజల నీళ్లు మన బరువును తగ్గించడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. ఇది మనకు కడుపు నిండిన భావనను కలిగించి అధిక ఆహారం తీసుకోకుండా చేస్తుంది. మెంతి గింజల నీళ్లతో రోగ నిరోధక శక్తి మెంతి గింజల నీళ్లు చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. మెంతి గింజలలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు మన చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు మొటిమలు లేదా మచ్చలను తగ్గించడంలో సహాయ పడతాయి. మెంతి గింజల నీళ్లు రోగ నిరోధక శక్తిని పెంచడంతోపాటు, శరీరం ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని పెంచుతాయి. ఇది నొప్పులను, వాపులను తగ్గిస్తుంది. ఆర్థరైటిస్ వంటి లక్షణాలను తగ్గించడానికి కూడా మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజల నీళ్ళతో జుట్టుకు ఆరోగ్యం మెంతి గింజలు నీళ్లు గుండె ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తాయి. మహిళలలో రుతు సమస్యలను తగ్గిస్తాయి. జుట్టు పెరుగుదలకు మెంతి గింజల నీళ్లు ఉపయోగపడతాయి. మెంతి గింజలు ప్రోటీన్, నికోటినిక్ ఆమ్లానికి మంచి మూలం. ఇవి జుట్టు ఆరోగ్యానికి మేలు చేస్తాయి. మెంతి గింజల నీళ్లు తాగడం వల్ల ఇది జుట్టు పెరుగుదలకు దోహదం చేస్తుంది. జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.




# ఈ మసాలా దినుసులతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు అన్నీ ఇన్నీ కావు!



మన నిత్యజీవితంలో ఉపయోగించే మసాలా దినుసులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తాయి అనే విషయం ప్రతి ఒక్కరికి ఖచ్చితంగా తెలుసుకోవాలి. మసాలా దినుసులను మనం వివిధ రకాల వంటకాలలో సువాసనను, రుచిని పెంచడానికి ఉపయోగిస్తూ ఉంటాం. అయితే అటువంటి మసాలా దినుసులు మనకు కావాల్సిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు దాగున్నాయి .అవి మన శరీరానికి ఆరోగ్యాన్ని ఇస్తున్నాయి. వాటి గురించి ప్రస్తుతం తెలుసుకుందాం. లవంగాలు లవంగాలలో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉంటాయి. లవంగాలు వంటల రుచిని పెంచడమే కాకుండా జలుబు, దగ్గు, పంటి నొప్పి వంటి సమస్యలకు ఎంతో బాగా పనిచేస్తాయి. లవంగాలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల మన జీర్ణక్రియ, అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. రోగనిరోధక శక్తి పెరుగుతుంది. రక్తంలో చక్కెర స్థాయిలను లవంగాలు నివారిస్తాయి. యాలుకలు వివిధ వంటకాలలో ఉపయోగించే యాలకులు మనకు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి. యాలుకలను ఆహారంలో భాగంగా చేసుకోవడం వల్ల అధిక రక్తపోటు నియంత్రించబడుతుంది. డిప్రెషన్ ను తగ్గించడానికి యాలుకలు ఎంతో ఉపయోగపడతాయి. యాలకులు జీర్ణక్రియను మెరుగుపరిచి జీర్ణ సంబంధిత సమస్యలకు పరిష్కారంగా ఉంటాయి. ఒత్తిడిని, ఆందోళనను తగ్గించడంలో యాలుకలు ఎంత బాగా ఉపయోగపడతాయి. దాల్చిన చెక్క దాల్చిన చెక్క మనకు ఆరోగ్యాన్ని ఇవ్వడానికి ఎంతగానో దోహదం చేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని, మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అధిక రక్తపోటును తగ్గిస్తుంది. డయాబెటిస్ తగ్గించడానికి కూడా ఎంతగానో దోహదం చేస్తుంది. దాల్చిన చెక్కలో మన చర్మానికి ఆరోగ్యాన్నిచ్చే గుణాలు కూడా ఉన్నాయి. మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. బిర్యానీ ఆకు బిర్యానీ ఆకు మన శరీరంలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుంది. ఇది యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ లను నివారిస్తుంది. చర్మ ఆరోగ్యాన్ని కూడా బిర్యానీ ఆకు మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ ను ఒత్తిడిని తగ్గిస్తుంది. జీర్ణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపునొప్పి, తలనొప్పి, జలుబు వంటి వాటికి ఎంతో బాగా ఉపయోగపడుతుంది. బిర్యానీ ఆకులో మన శరీరానికి కావాల్సిన ఎన్నో పోషకాలు ఉంటాయి.

# డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే ప్రాణాలకే ప్రమాదమా?

పుచ్చకాయ వేసవి కాలంలో చాలా మందికి ఇష్టమైన పండు, ఇది రుచికరమైనది మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలను కూడా కలిగి ఉంటుంది. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి జాగ్రత్తగా ఉండాలి, ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుంది. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది తెలుసుకోవడానికి, పుచ్చకాయ యొక్క పోషక విలువలు, గ్లైసెమిక్ సూచిక మరియు గ్లైసెమిక్ లోడ్ గురించి తెలుసుకోవడం ముఖ్యం. పుచ్చకాయలో పోషక విలువలు: పుచ్చకాయలో నీరు ఎక్కువగా ఉంటుంది, దాదాపు 92% నీరు ఉంటుంది. కేలరీలు తక్కువగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు కూడా ఉన్నాయి. దీనిలో విటమిన్ సి, ఎ, పొటాషియం, మెగ్నీషియం, లైకోపీన్ వంటి పోషకాలు ఉన్నాయి. దీనిలోని విటమిన్ ఎ రోగనిరోధక శక్తికి, చర్మ ఆరోగ్యానికి అవసరమైన యాంటీఆక్సిడెంట్. దీనిలోని పొటాషియం రక్తపోటును నియంత్రించడానికి , గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి అవసరం. పుచ్చకాయలో ఉండే లైకోపీన్ యాంటీఆక్సిడెంట్, ఇది గుండె జబ్బులు , కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుంది. చూస్తేనే వాంతులు ఖాయం పుచ్చకాయతో ఆరోగ్య ప్రయోజనాలు: మితంగా తిన్నప్పుడు పుచ్చకాయ డయాబెటిస్ ఉన్నవారికి కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది. దీనిలో నీరు ఎక్కువగా ఉంటుంది, ఇది డయాబెటిస్ ఉన్నవారికి ముఖ్యమైనది, ఎందుకంటే వారు నిర్జలీకరణానికి గురయ్యే ప్రమాదం ఉంది. దీనిలోని విటమిన్ సి , లైకోపీన్ వంటి యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి, ఇవి కణాలను నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలో విటమిన్ ఎ, పొటాషియం , మెగ్నీషియం వంటి విటమిన్లు , ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి అవసరం. దీనిలోని ఫైబర్ తక్కువగా ఉన్నప్పటికీ, ఇది ఇప్పటికీ కొంత ఫైబర్‌ను అందిస్తుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో మరియు జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. । గ్లైసెమిక్ సూచిక: గ్లైసెమిక్ సూచిక (ఉఎ) అనేది ఒక ఆహారం రక్తంలో చక్కెర స్థాయిలను ఎంత త్వరగా పెంచుతుందో కొలిచే సంఖ్య. అధిక ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను త్వరగా పెంచుతాయి, అయితే తక్కువ ఉఎ ఆహారాలు రక్తంలో చక్కెర స్థాయిలను నెమ్మదిగా పెంచుతాయి. గ్లైసెమిక్ లోడ్ అనేది ఆహారంలోని పరిమాణం మరియు ఉఎ రెండింటినీ పరిగణలోకి తీసుకునే సంఖ్య. ఉఒ అనేది రక్తంలో చక్కెర స్థాయిలపై ఒక ఆహారం యొక్క మొత్తం ప్రభావాన్ని మరింత ఖచ్చితంగా అంచనా వేస్తుంది. డయాబెటిస్ రోగులు పుచ్చకాయ తింటే: డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినవచ్చా లేదా అనేది వారి వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితి , రక్తంలో చక్కెర స్థాయిలపై ఆధారపడి ఉంటుంది. సాధారణంగా, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ , నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. ఇతర ఆహారాలతో కలిపితింటే?: అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. పుచ్చకాయను చిన్న భాగాలలో తినడం ముఖ్యం. ఒక కప్పు పుచ్చకాయలో దాదాపు 15 గ్రాముల కార్బోహైడ్రేట్లు ఉంటాయి. పుచ్చకాయను ప్రోటీన్ , ఆరోగ్యకరమైన కొవ్వులు కలిగిన ఇతర ఆహారాలతో కలిపి తినడం రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధించడంలో సహాయపడుతుంది. మీరు పుచ్చకాయను గింజలు, విత్తనాలు లేదా పెరుగుతో తినవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం: పుచ్చకాయ తిన్న తర్వాత రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడం ముఖ్యం, అది మీ రక్తంలో చక్కెర స్థాయిలను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోవడానికి. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయ తినడం గురించి సందేహాలు ఉంటే, వైద్యుడు లేదా డైటీషియన్‌ను సంప్రదించడం మంచిది. వారు మీ వ్యక్తిగత ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా సరైన సలహా ఇవ్వగలరు. డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను మితంగా తినవచ్చు. పుచ్చకాయలో చక్కెర ఎక్కువగా ఉన్నప్పటికీ, దానిలో ఫైబర్ మరియు నీరు కూడా ఉన్నాయి, ఇవి చక్కెర శోషణను నెమ్మదిస్తాయి . రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా పెరగకుండా నిరోధిస్తాయి. అయితే, డయాబెటిస్ ఉన్నవారు పుచ్చకాయను తినేటప్పుడు భాగం నియంత్రణను పాటించాలి. రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించాలి.






# రోజర్ బిన్నీ, రాహుల్ ద్రావిడ్, మిథాలీ రాజ్‌కు లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు





ముంబై: 2026 టీ20 వరల్డ్‌కప్ గెలిచిన సూర్యకుమార్ నేతృత్వంలోని భారత బృందాన్ని బీసీసీఐ( సన్మానించనున్నది. ఆదివారం జరిగే నమన్ అవార్డు ప్రదానోత్సవంలో సన్మాన కార్యక్రమం ఉండనున్నది. ఇటీవల ఐసీసీ టోర్నీల్లో అయిదు టైటిళ్లు గెలిచిన భారత జట్లను నమన్ అవార్డులతో సన్మానించనున్నారు. ఈ విషయాన్ని ఇవాళ బీసీసీఐ ప్రకటించింది. మార్చి 8వ తేదీన జరిగిన ఫైనల్లో సూర్య కుమార్ నేతృత్వంలోని భారత జట్టు టీ20 వరల్డ్‌కప్‌ను కైవసం చేసుకున్న విషయం తెలిసిందే. సూర్య బృందంతో పాటు 2025లో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన మహిళల జట్టు, ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన పురుషుల జట్టు, 2026 అండర్ 19 వరల్డ్‌కప్ గెలిచిన జట్టు, 2025 మహిళ అండర్19 వరల్డ్‌కప్ బృందాలను కూడా సత్కరించనున్నారు.అనేక మంది క్రికెటర్లకు వ్యక్తిగత అవార్డులను కూడా ఇవ్వనున్నది. టెస్టు, వన్డే కెప్టెన్ గిల్‌కు పాలీ ఉమ్రిగర్ అవార్డును ఇవ్వనున్నారు. మహిళల్లో బెస్ట్ ఇంటర్నేషన్ క్రికెటర్ అవార్డును స్మృతీ మంధానాకు ఇవ్వనున్నారు. మాజీ క్రికెటర్లు రోజర్ బిన్నీ, రాహుల్ ద్రావిడ్‌కు .. కల్నల్ సీకే నాయుడు లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డును అందజేయనున్నారు. ఇక బీసీసీఐ లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డును మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ అందుకోనున్నారు. 1983లో వన్డే వరల్డ్‌కప్ గెలిచిన భారత జట్టులో రోజర్ బిన్నీ సభ్యుడిగా ఉన్నారు. ఆ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసుకున్నారు. అయితే 2022 నుంచి 2025 వరకు రోజర్ బిన్నీ కోచ్, సెలెక్టర్, బీసీసీఐ అధ్యక్షుడిగా చేశారు. అంతర్జాతీయ క్రికెట్‌లో 24వేల రన్స్ చేసిన క్రికెటర్‌గా ద్రావిడ్‌కు గుర్తింపు ఉన్నది. 2024 టీ20 వరల్డ్‌కప్ గెలిచిన సమయంలో భారత జట్టు కోచ్‌గా ద్రావిడ్ ఉన్నారు.బెస్ట్ వుమెన్ డొమెస్టిక్ క్రికెటర్ కేటగిరీలో జగన్మోహన్ దాల్మియా అవార్డును ఇరా జాదవ్‌కు ఇవ్వనున్నారు. సీనియర్ డొమెస్టిక్ వన్డే ఫార్మాట్‌లో బెస్ట్ వుమెన్ క్రికెటర్ అవార్డు షఫాలీ వర్మను వరించనున్నది. బెస్ట్ ఆల్‌రౌండర్‌కు ఇచ్చే లాల్ అమర్‌నాథ్ అవార్డును ఆయుష్ మాత్రేకు ఇవ్వనున్నారు. రంజీల్లో బెస్ట ఆల్‌రౌండర్ అవార్డు విదర్భ ప్లేయర్ హర్ష్ దూబేకు వెళ్లనున్నది.

# స్పాట్ ఫిక్సింగ్.. వీడియో అనలిస్ట్‌పై జీవితకాల నిషేధం విధించిన బీసీసీఐ




స్పాట్ ఫిక్సింగ్‌కు పాల్పడిన ఓ వీడియో అనలిస్ట్‌పై బీసీసీఐ కఠిన చర్యలు తీసుకుంది. రంజీ ట్రోఫీ 2024 సీజన్‌లో రాజా రెడ్డి అనే వ్యక్తి ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఫిర్యాదులు అందాయి. విచారణ చేపట్టిన బీసీసీఐ.. నేరం రుజువు కావడంతో చర్యలకు ఉపక్రమించింది. అతడిపై జీవితకాల నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది.రెండేళ్ల క్రితం ఆంధ్ర-మధ్య ప్రదేశ్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ సమయంలో వీడియో అనలిస్ట్ రాజా రెడ్డి ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఫిర్యాదులు అందాయి. దీనిపై యాంటీ కరప్షన్ అండ్ సెక్యూరిటీ యూనిట్ విచారణ చేపట్టింది. కండక్టర్ కోడ్ ఆర్టికల్స్ 2.1.3, 2.1.14 కింద రాజా రెడ్డిపై నిషేధం విధించింది. బీసీసీఐ నియమించిన వీడియో అనలిస్ట్ కావడంతో అతడికి థర్డ్ అంపైర్, మ్యాచ్ రిఫరీ రూమ్‌లకు వెళ్లేందుకు అనుమతి ఉంది. ఆంధ్ర జట్టు మేనేజర్ చేసిన ఫిర్యాదు ప్రకారం.. జట్టు 'ప్లేయింగ్ చీఏ'కు సంబంధించిన సమాచారాన్ని అందించినందుకు ఆంధ్ర ఆటగాడు గిరినాథ్ రెడ్డికి రూ.5లక్షల మొత్తాన్ని రాజా రెడ్డి ఆఫర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. వాట్సప్ కాల్, చాట్ హిస్టరీని బీసీసీఐ కమిటీ పరిశీలించింది. గిరినాథ్ రెడ్డి ఈ విషయాన్ని టీమ్ మేనేజర్ దృష్టికి తీసుకెళ్లాడని.. తమకు వచ్చిన ఫిర్యాదుతో విచారించగా రాజా రెడ్డి నేరం చేసినట్టు తేలిందని బీసీసీఐ వెల్లడించింది.

# పాక్ ఆటగాళ్లకు రూ.50లక్షల జరిమానా.. ఆ వార్తలను ఖండించిన పీసీబీ




టీ20 ప్రపంచ కప్ 2026లో పాకిస్థాన్ ఘోరంగా విఫలమైన సంగతి తెలిసిందే. పసికూన జట్లపై కూడా పాక్ బ్యాటర్లు పెద్దగా రాణించలేకపోయారు. దీంతో సూపర్ 8 స్టేజిలోనే టోర్నీ నుంచి నిష్క్రమించాల్సిన పరిస్థితి ఏర్పడింది. అప్పటి నుంచి పాకిస్థాన్ ప్లేయర్లకు సంబంధించి ఓ వార్త నెట్టింట తెగ చక్కర్లు కొడుతోంది. ప్రపంచ కప్ వంటి మెగా టోర్నీలో తీవ్రంగా విఫలమైన ఆటగాళ్లకు పీసీబీ ఒక్కొక్కరికి రూ.50లక్షల జరిమానా విధించిందంటూ వార్తలు వచ్చాయి. తాజాగా ఈ విషయంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పందించింది. ఆ వార్తలన్నింటినీ ఖండించింది.'ప్రపంచ కప్ టోర్నీ తర్వాత పాకిస్థాన్ ప్లేయర్లపై జరిమానా విధించారనే వార్తలు వస్తున్నాయి. ఇలాంటి నిర్ణయం పీసీబీ తీసుకోలేదు. అలాంటి ప్రతిపాదన కూడా లేదు. ఇవన్నీ సోషల్ మీడియాలో వచ్చిన వదంతులే. ఆ వార్తల్లో నిజం లేదు. ఏ ప్లేయర్‌కు పీసీబీ జరిమానా విధించలేదు' అని పీసీబీ అధికారి ఆమిర్ మీర్ వెల్లడించారు.పాక్ ప్లేయర్లపై జరిమానా విధించారనే వార్తలపై ఆ దేశ మాజీ క్రికెటర్ అహ్మద్ షెహజాద్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'అవసరం అయితే ఆటగాళ్ల తరఫున ఆ రూ.50లక్షలు నేనే చెల్లిస్తా. దేశం లేదా క్రికెట్ అభివృద్ధికి అది ఉపయోగపడితే ఆ జరిమానాను చెల్లించడానికి సిద్ధంగా ఉన్నా' అని మీర్ పేర్కొన్నాడు.ఇదిలా ఉండగా.. పొట్టి ప్రపంచ కప్ 2026లో సల్మాన్ అలీ ఆఘా నేతృత్వంలో పాకిస్థాన్ జట్టు బరిలోకి దిగింది. పెద్దగా ప్రభావం చూపలేక సూపర్-8 దశలోనే నిష్క్రమించింది. వరుసగా రెండోసారి టీ20 ప్రపంచ కప్‌లో నాకౌట్ దశకు చేరకుండానే ఇంటి ముఖం పట్టింది. ముఖ్యంగా భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్ తీవ్రంగా విఫలమైంది. ఆ మ్యాచ్‌లో 114 పరుగులకే ఆలౌట్ అయి 61 పరుగుల తేడాతో ఓటమి చవి చూసింది.

# గంభీర్‌కు ముందుంది అసలైన పరీక్ష: గంగూలీ

గౌతమ్ గంభీర్ ఇటీవల రెండు ఐసీసీ ట్రోఫీలను గెలుచుకున్న తొలి టీమిండియా హెచ్ కోచ్‌గా రికార్డు సృష్టించాడు. అతడి ఆధ్వర్యంలో 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, టీ20 ప్రపంచ కప్ 2026 టైటిల్‌ను టీమిండియా కైవసం చేసుకుంది. అనేక అవరోధాలను అధిగమించిన భారత్ జట్టు.. సరైన సమయంలో వరుసగా రెండు టీ20 ప్రపంచ కప్ టైటిళ్లను గెలుచుకుంది. ఈ నేపథ్యంలో గంభీర్‌కు భారత దిగ్గజ కెప్టెన్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ స్వీట్ వార్నింగ్ ఇచ్చాడు. అంతేకాక గంభీర్ కు దాదా పలు సలహాలు కూడా ఇచ్చాడు. వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో జరగనున్న వన్డే ప్రపంచ కప్ గంభీర్‌కు 'అసలైన అగ్ని పరీక్ష' అని దాదా హెచ్చరించాడుబోరియా మజుందార్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో గంగూలీ మాట్లాడుతూ..' వచ్చే ఏడాది దక్షిణాఫ్రికాలో జరిగే వన్డే ప్రపంచ కప్ రూపంలో గంభీర్‌కు అసలైన పరీక్ష ఎదురుకానుంది. అక్కడి పరిస్థితులు జట్టును, కోచ్‌ను



తీవ్రంగా పరీక్షిస్తాయి. అయితే గంభీర్ ఆధ్వర్యంలో ఉన్న ప్రస్తుత జట్టుపై నాకు పూర్తి నమ్మకం ఉంది. అతడు శిక్షకుడిగా మరోసారి కచ్చితంగా విజయం సాధిస్తాడు ' అని గంగూలీ పేర్కొన్నాడు.అయితే టెస్టుల్లో మాత్రం గంభీర్ తన శైలిని మార్చుకోవాలని గంగూలీ సూచించాడు. 'టెస్టుల్లో గంభీర్ ఇంకా మెరుగుపడాలి. ముఖ్యంగా పిచ్ ఎలా ఉంటుందనే దానిపై ఎక్కువగా ఆలోచన చేయకపోవడం మంచిది. పిచ్‌ను పిన్ టూ పిన్ పరీక్షించి చూడటం మానేయాలి. స్వదేశంలో జరిగే మ్యాచుల కోసం స్పిన్నర్లకు అనుకూలించే టర్నింగ్ వికెట్లు అవసరం లేదు. మంచి పిచ్‌పై ఆడితేనే ఉత్తమ ఫలితాలు వస్తాయి. ఇంగ్లండ్ సిరీస్ ఫలితాలే అందుకు నిదర్శనం' అని గంగూలీ చెప్పుకొచ్చాడు.


# బ్యాడ్మింటన్ చరిత్రను దెబ్బ తీయొద్దు..

## స్కోర్‌ను 15 పాయింట్లకు తగ్గించొద్దు..!



భారత మాజీ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ బ్యాడ్మింటన్ స్కోరింగ్‌లో మార్పులను తీవ్రంగా ఖండించింది. ప్రపంచ బ్యాడ్మింటన్ సమఖ్యప్రతిపాదిస్తున్న 15 పాయింట్ల ఆలోచనను తక్షణమే విరమించుకోవాలని ఆమె హితవు పలికింది. ప్రస్తుతం అనుసరిస్తున్న 21 పాయింట్ల విధానమే ఆటకు మేలని.. ఇదే స్కోరింగ్‌ను ఇకపైనా కొనసాగించాలని సైనా కోరింది.బ్యాడ్మింటన్ ఆటలో మార్పులకు శ్రీకారం చుట్టాలనుకున్న ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య తీరుపై విమర్శలు వస్తున్నాయి. డెన్మార్క్‌లోని హ్వార్సెన్స్‌లో ఏప్రిల్ 25న జరుగబోయే బీడబ్ల్యూఎఫ్ వార్షిక సమావేశంలో 315 పాయింట్ల స్కోరింగ్ ఓటింగ్‌కు సిద్ధమవుతున్న వేళ పాత విధానమే బాగుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈమధ్యే అంతర్జాతీయ మూమెంట్స్ టు యునైటెడ్ నేషన్స్‌లో భారత సలహాదారుగా నియమితులైన భారత మాజీ షట్లర్ సైనా నెహ్వాల్ సైతం ఇదే మాట అంటోంది. సెట్ పాయింట్లను 21 నుంచి 15కు తగ్గించడం సరికాదని ఆమె చెబుతోంది.'బ్యాడ్మింట్ ఆటకు ఘనమైన చరిత్ర ఉంది. ఆల్ ఇంగ్లండ్ ఓపెన్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్స్, బీడబ్ల్యూఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్ వంటివి ఎంతో ప్రత్యేకం. ఎందుకంటే ఈ టోర్నీల్లో తీవ్రమైన పోటీతో పాటు ఓర్పును ప్రదర్శించాల్సి ఉంటుంది. కాబట్టి.. స్కోరింగ్‌లో ఏ విధమైన మార్పులు చేయాలనుకున్నా సరే జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్రస్తుతం అమలులో ఉన్న 21 పాయింట్ల విధానం ఎంతో బాగుంది. గత కొన్నేళ్లుగా ఆటగాళ్లందరూ ఈ స్కోరింగ్‌కే అలవాటు పడ్డారు. ఒకవేళ స్కోరింగ్‌లో మార్పులు చేస్తే.. ర్యాలీలు ఆడడంపై, పోటీతత్వంలో సమతుల్యం కూడా దెబ్బతింటుంది. ఏదిఏమైనా.. ప్లేయర్ల దృష్టంతా పోటీల మీదే ఉండాలి.. ఆట స్ఫూర్తిని కొనసాగించేలా ఉండాలి' అని వెల్లడించిన సైనా క్రీడాకారులు సంక్షేమంపై దృష్టి సారించాలని బీడబ్ల్యూఎఫ్‌ను కోరింది.

# ఇంటర్నేషనల్ క్రికెట్‌లో అయిదేళ్లు.. భావోద్వేగ పోస్టు పెట్టిన సూర్యకుమార్



ముంబై: అంతర్జాతీయ క్రికెట్‌లోకి సూర్యకుమార్ యాదవ్( అడుగుపెట్టి అయిదేళ్లూ పూర్తి అయ్యింది. ఈ నేపథ్యంలో ఓ భావోద్వేగ పోస్టు పెట్టాడు టీమిండియా కెప్టెన్. తాజాగా ముగిసిన టీ20 వరల్డ్‌కప్‌కు భారత సారథిగా బాధ్యతలు నిర్వర్తించిన విషయం తెలిసిందే. కెప్టెన్‌గా వరల్డ్‌కప్‌ను అందుకున్న సూర్య తన పోస్టులో భారత జెర్సీని ధరించడం గొప్ప ఫీలింగ్‌గా భావిస్తున్నట్లు చెప్పాడు. ఆ అనుభవాన్ని మాటల్లో చెప్పలేనన్నాడు. తన ఎక్స్ అకౌంట్‌లో సూర్య ఓ వీడియోను షేర్ చేశాడు. అయిదేళ్ల క్రితం ఓ కల నిజమైందని, భారత జెర్సీని ధరించడం మాటల్లో వర్ణించలేనని, టీమిండియాకు ఎన్నో జ్ఞాపకాలు కలిగించినట్లు తన వీడియో పోస్టులో తెలిపాడు.సూర్యకుమార్ 2021, మార్చి 14వ తేదీన అంతర్జాతీయ క్రికెట్‌లోకి ఎంటరయ్యాడు. అప్పుడు అతని వయసు 30 ఏళ్లు 181 రోజులు. అహ్మదాబాద్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 మ్యాచ్‌తో అతను అరంగేట్రం చేశాడు. అయితే అదే వేదికపై సూర్య తాజాగా టీ20 వరల్డ్‌కప్‌ను అందుకున్నారు. సూర్య తన టీ20 కెరీర్‌లో ఇప్పటి వరకు 113 మ్యాచ్‌లు ఆడి, వాటిల్లో 3272 రన్స్ చేశాడు. దీంట్లో నాలుగు సెంచరీలు, 25 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టీ20 ఫార్మాట్‌లో అత్యధిక పరుగులు సాధించిన మూడవ బ్యాటర్‌గా నిలిచాడు. అతనికంటే ముందు రోహిత్ శర్మ (4231), విరాట్ కోహ్లీ(4188) ఉన్నారు.2021 జూలై 18వ తేదీన వన్డేల్లోకి ఎంట్రీ ఇచ్చాడు. కొలంబోలో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో అతను వన్డే కెరీర్ ప్రారంభించాడు. ఆ తర్వాత 2023లో నాగపూర్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో టెస్టు అరంగేట్రం చేశాడు. 2022లో ఐసీసీ మెన్స్ టీ20 క్రికెటర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందుకున్నాడు. తాజాగా ముగిసిన వరల్డ్‌కప్‌లో అతను 242 రన్స్ స్కోరు చేశాడు. బార్బడోస్‌లో టీ20 వరల్డ్‌కప్ గెలిచిన రోహిత్ జట్టులో సూర్య సభ్యుడిగా ఉన్నాడు.

# ఐపీఎల్ ప్లేయర్‌పై చట్టపరమైన చర్యలకు సిద్ధమైన పాకిస్థాన్

ఐపీఎల్2026లో పాల్గొనేందుకు చివరి నిమిషంలో పాకిస్థాన్ సూపర్ లీగ్ (ఖూఒ) నుంచి జింబాబ్వే పేస్ బౌలర్ బ్లెస్సింగ్ ముజారబానీ వైదొలగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనే ఆలోచనలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ముజరబానీ పీఎస్ఎల్‌లోకి వెళ్లేందుకు రూ.1.10 కోట్లతో ఇస్లామాబాద్ యునైటెడ్ జట్టుతో ఒప్పందం కుదుర్చుకున్నాడు.అయితే అనూహ్యంగా ఐపీఎల్(ఎఖఒ)లో అవకాశం రావడంతో పీఎస్ఎల్‌ను వీడాలని నిర్ణయించుకున్నాడు. మూడు సార్లు ఐపీఎల్ టైటిల్ గెలిచిన కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు బంగ్లాదేశ్ ప్లేయర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్థానంలో ముజరబానీని తీసుకుంది. బీసీసీఐ ఆదేశాల మేరకు ముస్తాఫిజుర్ ను కేకేఆర్ విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచ కప్ 2026లో ముజరబాని 13 వికెట్లు సాధించాడు. జింబాబ్వే సూపర్-8కి చేరడంలో ముజరబాని కీలక పాత్ర పోషించాడు. మార్చి 17న కేకేఆర్ జట్టులోకి చేరనున్నాడు.మరోవైపు పీఎస్ఎల్(ఖూఒ) ఫ్రాంచైజీతో ఒప్పందం కుదుర్చుకున్న ఆటగాడు ఐపీఎల్ జట్టులో చేరడం ఇది వరుసగా రెండోది. గత సీజన్లో దక్షిణాఫ్రికా ఆల్ రౌండర్ కార్బిన్ బాష్‌ను పెషావర్ జల్మీ ఫ్రాంచైజీ డైమండ్ పిక్‌గా ఎంపిక చేసింది. అయితే అనూహ్యంగా ఐపీఎల్ జట్టైన ముంబై ఇండియన్స్‌లో చేరాడు. పీఎస్ఎల్ నుంచి బాష్ వైదొలగడంతో లీగ్ అతనిపై ఒక సీజన్ నిషేధం విధించింది.






# సముద్ర ఖని కార్మేని సెల్వం



నేటి ఆధునిక కాలంలో డబ్బు, కుటుంబం మరియు మనుషుల ఆశయాల చుట్టూ తిరిగే ఆసక్తికరమైన కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'కార్మేని సెల్వం'. పాత్వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా, రామ్ చక్రి దర్శకత్వంలో తెలుగు, తమిళంలో రూపొందిన ఈ ద్విభాషా చిత్రం ఏప్రిల్ 3న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. సముద్రఖని కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్ర పోషించగా, లక్ష్మి ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్ తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ప్రముఖ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రాన్ని పంపిణీ చేస్తుండగా, యువరాజ్ దక్షన్ ఛాయాగ్రహణం అందించారు. ఈ సినిమా విడుదల తేదీ దగ్గర పడుతున్న సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలు ఉన్నాయి అంటూ విలక్షణ నటుడు సముద్రఖని చెప్పే పవర్‌ఫుల్ వాయిస్ ఓవర్‌తో ప్రారంభమైన ఈ టీజర్, నేటి సమాజంలో ఉన్న ఆర్థిక సవాళ్లను కళ్ళకు కట్టినట్లు చూపిస్తోంది. ముఖ్యంగా క్రెడిట్ కార్డ్ కల్చర్, ఈఎంఐల భారం, క్రిప ÷–టో పెట్టుబడులు మరియు త్వరగా ధనవంతులు కావాలనే ఆశతో చేసే ప్రయత్నాలు మధ్యతరగతి జీవితాలను ఎలా ప్రభావితం చేస్తున్నాయో ఇందులో అర్థవంతంగా చూపించారు. సముద్రఖని తన కుటుంబంతో గడిపే హృద్యమైన సన్నివేశాలు ఒకవైపు, విదేశాల్లో ఒంటరిగా కనిపించే దృశ్యాలు మరోవైపు సినిమాపై క్యూరియాసిటీని పెంచుతున్నాయి. టీజర్ చివర్లో 'రిచ్ కావాలంటే రిచ్ మనిషిలా ఖర్చు చేయడం నేర్చుకోవాలి? డబ్బు లేకపోతే అప్పు తీసుకుని ఖర్చు చేయాలి' అని సముద్రఖని చెప్పే డైలాగ్ నేటి వినియోగదారి తత్వానికి అద్దం పడుతోంది. సామాజిక సందేశంతో పాటు కమర్షియల్ విలువలతో రాబోతున్న ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో వేచి చూడాలి.







# ఓటిటిలోకి బార్డర్–2



బాలీవుడ్ నటుడు సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన భారీ యుద్ధ చిత్రం 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లను సాధించి ప్రస్తుతం ఓటీటీ విడుదలకు సిద్ధమవుతోంది. 1997లో వచ్చిన క్లాసిక్ వార్ డ్రామా 'బోర్డర్'కు సీక్వెల్‌గా, అనురాగ్ సింగ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం జనవరి 23న థియేటర్లలో విడుదలై సుమారు రూ. 480 కోట్లకు పైగా వసూళ్లతో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ భారీ విజయం తర్వాత, ప్రముఖ అంతర్జాతీయ ఓటీటీ ఎ÷–లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం మార్చి 20 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1971 భారత్–పాక్ యుద్ధం నేపథ్యంలో సాగే ఈ సినిమాలో సన్నీ డియోల్‌తో పాటు వరుణ్ ధావన్, దిల్జీత్ దోసాంజ్, అహాన్ శెట్టి కీలక పాత్రల్లో నటించి మెప్పించారు.




# స్పీడ్‌గా ఎన్టీఆర్ డ్రాగన్ షూటింగ్



ఎన్టీఆర్–ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'డ్రాగన్'. ఇటీవల జోర్డాన్‌లో కీలకమైన షెడ్యూల్‌ను పూర్తి చేసుకున్న చిత్ర యూనిట్, ఇప్పుడు తదుపరి యాక్షన్ వేట కోసం సిద్ధమైంది. జోర్డాన్ షెడ్యూల్‌లో హై–వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కించాడు ప్రశాంత్ నీల్. ఇక ఇప్పుడు నెక్ట్స్ షెడ్యూల్‌లో కూడా భారీ యాక్షన్ ఉండబోతుందని తెలుస్తోంది. కొత్త షెడ్యూల్ ఈ వారంలోనే హైదరాబాద్‌లో ప్రారంభం కానుందని సమాచారం. ఇందుకోసం నగర శివార్లలోని ఒక ప్రముఖ స్టూడియోలో మూడు భారీ సెట్లను నిర్మించారట. ఇందులో విలన్ ఇంటికి సంబంధించిన సెట్ కూడా ఉందట. దాదాపు నెల రోజులకు పైగా సాగే ఈ లాంగ్ షెడ్యూల్‌లో.. సినిమాలోని కీలక సన్నివేశాలను చిత్రీకరించనున్నారట. ఇక ఇక్కడ షూటింగ్ పూర్తయిన వెంటనే, చిత్ర యూనిట్ తదుపరి షెడ్యూల్ కోసం శ్రీలంక వెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అక్కడ కూడా యాక్షనే ఉంటుందని టాక్. మొత్తంగా చూసుకుంటే.. డ్రాగన్ యాక్షన్ షెడ్యూల్సే ఎక్కువగా ఉన్నాయి. ఈ లెక్కన ప్రశాంత్ నీల్ ఏ రేంజ్ యాక్షన్ డోస్ ఇవ్వబోతున్నాడో అర్థం చేసుకోవచ్చు. ఈ సినిమాలో రుక్మిణీ వసంత్ హీరోయిన్‌గా నటిస్తుండగా, బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ మరియు మలయాళ నటుడు టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించబోతున్నారు. 'కె.జి.ఎఫ్', 'సలార్' వంటి బ్లాక్ బస్టర్స్ తర్వాత ప్రశాంత్ నీల్ నుంచి వస్తున్న చిత్రం కావడంతో.. డ్రాగన్ పై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి.

# ఓటిటిలోకి రవితేజ భర్త మహాశయుకలు విజ్ఞప్తి

## మాస్ కాదాస్ ఫంకీ




మాస్ మహారాజా రవితేజ హీరోగా తెరకెక్కిన ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'భర్త మహాశయులకు' చివరకు ఓటిటిలోకి వచ్చేసింది. దర్శకుడు కిషోర్ తిరుమల రూపొందించిన ఈ సినిమాలో హీరోయిన్లుగా ఆషిక రంగనాథ్, డింపుల్ హయతి నటించారు. ఈ చిత్రం ఈ ఏడాది సంక్రాంతి కానుకగా థియేటర్లలో విడుదలై మంచి స్పందనను అందుకుంది. సంక్రాంతి సందర్భంగా విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద డీసెంట్ కలెక్షన్స్ సాధించి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా రవితేజ స్టైల్ మాస్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు ఫ్యామిలీ ఎలిమెంట్స్ కూడా ఉండటంతో ప్రేక్షకులు సినిమాను బాగా ఆదరించారు. మాస్ మహారాజా గత కొన్ని సినిమాలతో పోలిస్తే ఈ సినిమా థియేటర్లలో మంచి రన్‌ను నమోదు చేసింది. అయితే థియేటర్లలో విడుదలైన తర్వాత ఈ సినిమా ఓటీటీలోకి రావడానికి కొంత సమయం పట్టింది. ఇతర సినిమాలు తక్కువ సమయంలోనే ఓటిటిలోకి వస్తున్న నేపథ్యంలో 'భర్త మహాశయులకు' మాత్రం ఆలస్యంగా డిజిటల్ స్ట్రీమింగ్‌కు వచ్చింది. ఇక తాజాగా ఈ సినిమా ఓటిటి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫార్మ్ జిఇఇ5 సొంతం చేసుకుంది. ఈ చిత్రాన్ని తెలుగు మాత్రమే కాకుండా తమిళ్, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ప్రేక్షకులకు అందుబాటులో ఉంచారు. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా కయాదు లోహర్ హీరోయిన్ గా దర్శకుడు అనుదీప్ కే వి తెరకెక్కించిన ఫన్ డ్రామా చిత్రమే 'ఫంకీ' థియేటర్స్ లో ఒక డిజప్పాయింట్ చేయగా, ఈ మూవీ ఓటీటీలో ఈ సినిమా స్ట్రీమింగ్ కి వచ్చేసింది. ఈ చిత్రాన్ని పాపులర్ సంస్థ నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఇందులో ఈ సినిమా నేటి నుంచి అందుబాటులోకి వచ్చిం ది. అనుదీప్ గత సినిమా ప్రిన్స్ కూడా థియేటర్స్ తర్వాత ఓటీటీ లోకి వచ్చాక ఓ వర్గం ఆడియెన్స్ ని ఫ్యాన్స్ చేసుకుంది. మరి అలానే ఫంకీ కి కూడా జరుగుతుందా లేదా అనేది వేచి చూడాలి.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**